


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 103, పేజీలు - 08
గురువారం, సెప్టెంబర్ 18, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD






## ప్రపంచ వేదికపై తెలంగాణ జెండా
# ఎగిరే స్థాయికి చేరాలి

### ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

- పబ్లిక్ గార్డెన్స్ ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ సాయుధ పోరాటం చాలా గొప్పదన్న సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమన్న సీఎం
- మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న సీఎం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం, రైతులను రాజులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పబ్లిక్ గార్డెన్స్ లో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో సీఎం రేవంత్ పాల్గొని మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి వీర వనితలు పోరాటంలో ముందు నడిచారు. దేశంలో తెలంగాణ మహిళలు ఉన్నతంగా నిలిచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నారాయణపేట జిల్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులో 6 నెలల్లో రూ.15.50 లక్షల లాభాలు ఆర్జించారు. అవకాశం వస్తే ఏదైనా సాధిస్తామని మహిళలు నిరూపించారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర తెలంగాణ. నిజాం నియంతృత్వ పాలనపై సామాన్యుడు సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయం నేడు మనం అనుభవిస్తోన్న ప్రజాస్వామ్యం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని రేవంత్ రెడ్డి కొనియాడారు.

**ఆహార ధాన్యాల ఉత్పత్తిలో దేశానికి ఆదర్శం..**

ఆహార ధాన్యాల కొరత నుంచి ధాన్యాల సమృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ సొంతం. రుణమాఫీ చేశాం. రైతుల కోసం తెస్తున్న పథకాలు వారిని రాజును చేస్తున్నారు. రాష్ట్రంలో 25.31 లక్షల 20 వేల 600 కోట్ల మేర రుణమాఫీ చేశాం. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులను ఆదుకున్నాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద 9 రోజుల్లో 9 వేల కోట్లు జమ చేశాం.

లక్షా 4 వేల కోట్లు రైతు ప్రయోజనాల కోసం ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం మాది. రైతుల నుంచి చివరి గింజ ధాన్యం కొని 48 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం. 24 గంటలు వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తితో దేశానికి ఆదర్శంగా నిలిచింది. ఈ ఏడాది 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యంతో అగ్రస్థానంలో నిలిచాం.

**నియామకాలలో రికార్డు**

తక్కువ సమయంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ద్వారా నిరుద్యోగ యువకులకు అందించాం. మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఆర్థిక సహాయాన్ని అందించా. తరువాత ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులకు మరో లక్ష రూపాయలు ఇచ్చాం. ఇప్పటివరకూ 10 మంది అఖిల భారత సర్వీసులకు ఎంపిక కావడం గర్వకారణం. తెలంగాణ యువత ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ లాంటి సర్వీసులకు ఎంపికై రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచుతున్నారు.

**కృష్ణా, గోదావరి నదీ జలాలపై రాజీ పడేది లేదు**


గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి చట్టంతో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైపోయింది. మా ప్రభుత్వం వచ్చాక, భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి సమర్థంగా అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో మాత్రమే పేదలకు సన్నబియ్యం ఇచ్చే కార్యక్రమం అమలులో ఉంది. కృష్ణా, గోదావరి నదీ జలాలపై

2లో..



## రెప్పపాటులోనే మన సైనికులు పాక్‌ను
# మోకరిల్లేలా చేశారు

### -జైషే ఉగ్రవాది వీడియోపై స్పందించిన మోదీ



**ధార్ (ప్రశ్న న్యూస్)** భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో మౌలానా మసూద్ అజార్ కుటుంబం చిన్నాభిన్నమైందని జైషే మహమ్మద్ కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ మాట్లాడిన వీడియోపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. పాకిస్థాన్‌ను మన సైనికులు మోకరిల్లేలా చేశారని ప్రదాని కొనియాడారు. మధ్యప్రదేశ్‌లోని ధార్‌లో జరిగిన తన 75వ జన్మదినోత్సవ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ "మే 7న భారత సైన్యం జరిపిన దాడిలో మసూద్ అజార్ కుటుంబం ముక్కలైందని జైషే మహమ్మద్ కమాండర్ వీడియోలో చెప్పాడు, ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్థాన్ ఒక్కక్షణంలో మోకరిల్లింది" అని అన్నారు." నిన్ననే దేశం,

2లో..

## సాయుధ పోరాట స్ఫూర్తితో
# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కొందాం

### - కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

- కాంగ్రెస్ ప్రభుత్వానివి నియంతృత్వ పోకడలని తీవ్ర విమర్శ
- గ్రూప్-1, రైతుల సమస్యలపై ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ
- కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో మళ్లీ సంక్షేమ రాజ్యం తెస్తామన్న కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన కేటీఆర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణులతో వ్యవహరిస్తోందని, ఈ పోకడలను తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదుర్కోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని



2లో..

# ఏపీ లిక్కర్ కేసులో మరో మలుపు

### - మిథున్ రెడ్డిని కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సిట్ పిటిషన్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పరిణామం కేసులో మరో కీలక మలుపుగా మారింది. మద్యం స్కామ్‌కు సంబంధించిన కీలక సమాచారం రాబట్టేందుకు మిథున్ రెడ్డిని ఐదు రోజుల పాటు తమ విచారణకు అనుమతించాలని సిట్ అధికారులు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు.

2లో..



## నిరుద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వం మనుగడ సాధించలేదు

### - ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తిరుగుబాటు.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ ను మరోసారి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి టార్గెట్ చేశారు. యువతను ఉద్యోగాల పేరుతో మోసం

2లో..

## హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశే
# మా నినాదం



- విశాఖలో 'స్వస్త్ నారీ' కార్యక్రమం
- హాజరైన నిర్మలా సీతారామన్, చంద్రబాబు
- చక్కెర, ఉప్పు, నూనె వాడకం తగ్గించాలని కోరిన సీఎం
- మహిళా ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది అని ఉద్ఘాటన
- ప్రతీ కుటుంబానికీ రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా అని ప్రకటన

2లో..

**మొక్కు తీర్చుకోవడానికి 151 మేకలను బలిచ్చిన లారీ డ్రైవర్**

2లో..




## ఈసీ కొత్త నిబంధనలు

- కొత్త మార్గదర్శకాలను విడుదల చేసిన ఎన్నికల కమిషన్
- ఈవీఎంలపై ఇక నుంచి అభ్యర్థుల ఫోటోలు ముద్రణ
- ఓటర్ల గందరగోళానికి తెరదించే ప్రయత్నాలు



2లో..

**అవినీతి విషయంలో పాక్ ను అన్యాయంగా నిందిస్తున్నారు**



ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్) పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. అమెరికా

2లో..

## ఎవరు పార్టీలు పెట్టినా
# స్వాగతిస్తాం

### - మల్లన్న కొత్త పార్టీపై పీసీసీ అధ్యక్షుడి స్పందన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీ లేదంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో స్పందించారు. కవితకు

2లో..

## తెలంగాణలో పురుడుపోసుకున్న
# కొత్త పార్టీ

### - తీన్మార్ మల్లన్న నుంచి కొత్త రాజకీయ పార్టీ ప్రకటన

- 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం - పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న
- అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం - ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ తన కొత్త రాజకీయ పార్టీకి 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' అనే పేరును ఖరారు చేశారు. హైదరాబాద్ లోని ఓ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో పార్టీని ప్రకటించారు. పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు, జెండా పైభాగంలో ఎరుపు రంగు, కింది భాగంలో ఆకుపచ్చ రంగు ఉన్నాయి. జెండా మధ్యలో కార్మిక చక్రాన్ని, దాని నుంచి పైకి లేస్తున్నట్లుగా పిడికిలి బిగించిన అరచేతి చిహ్నంగా పొందుపరిచారు. జెండాపై 'ఆత్మగౌరవం, అధికారం, వాటా' అనే నినాదాన్ని ముద్రించారు. తీన్మార్ మల్లన్న




2లో..

## ఒకటి నుంచి 12 తరగతుల వరకు
# సమూల మార్పులు

- ధనవంతులు కూడా ప్రభుత్వ బడుల్లో చేరేలా కొత్త విద్యావిధానం
- విద్యా రంగంపై సంతృప్తి లేదు, సమూల ప్రక్షాళనే మా ధ్యేయం
- విద్యా రంగంపై అయ్యే వ్యయానికి ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం
- తెలంగాణ విద్యా విధానంలో సిలబస్ రూపకల్పన
- రానున్న 25 ఏళ్ల వరకు విద్యా వ్యవస్థకు దిశానిర్దేశం చేసేలా తెలంగాణ విద్యా విధానం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) క్షేత్ర స్థాయి పరిస్థితులు, అధ్యయనం, భవిష్యత్ అవసరాలకు తగినట్లు రూపొందించే తెలంగాణ విద్యా విధానం భారతదేశ విద్యా విధానానికి దిక్సూచిలా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో భాష ఉన్న వారి దగ్గర జ్ఞానం లేదని జ్ఞానం ఉన్న చోట భాష లేదని రెండు ఉన్న చోట నైపుణ్యాలు లేవని కానీ ఈ మూడింటి కలబోతగా విద్య ఉండాలని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ విద్యా విధానం నివేదిక రూపకల్పనపై తెలంగాణ సెక్రటేరియట్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో



2లో..

## ప్రపంచ వేదికపై తెలంగాణ జెండా ఎగిరే స్థాయికి చేరాలి

రాజీ పడేది లేదు. న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నాం. 904 టీఎంసీల నీటి హక్కులను సాధించేందుకు ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించి, కృష్ణా నదీ జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాము. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తిచేసి, ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా, వెనకడుగు వేయం. ఈ డిసెంబర్ 9 నాటికి అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు.

### గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా హైదరాబాద్

హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. 2047 నాటికి రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావడంతో పాటు కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. మూసీ నదీ పక్కన నివసించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పించి, వారికి ఉపాధి అవకాశాలు అందించేందుకు చర్యలు చేపడతాం. అలాగే, పర్యాటకులను ఆకర్షించే విధంగా మూసీ నదిని రూపుదిద్దుతాం అన్నారు.

## రెప్పపాటులోనే మన సైనికులు పాక్‌ను మోకరిల్లేలా చేశారు

ప్రపంచం మరోసారి చూసింది ఒక పాకిస్థానీ ఉగ్రవాది ఏడుస్తూ తన పరిస్థితి చెప్పాడు ఇది నూతన భారత్. ఎవరి అణు బెదిరింపులకు భయపడదు శత్రువు గూటిలోకి దూసుకెళ్లి దెబ్బతీస్తుంది" అని మోదీ పునరుద్ఘాటించారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో మసూద్ కుటుంబం చిన్నాభిన్నమైందని ఇలియాస్ కశ్మీర్ వ్యాఖ్యానించాడు. "భరతమాత భద్రతకు దేశం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది మన సోదరీమణులు, కుమార్తెల నుదుట సిందూరాన్ని పాకిస్థాన్ ఉగ్రవాదులు తుడిచేశారు ఆపరేషన్ సిందూర్‌తో మనం ఉగ్రవాద శిభిరాలను ధ్వంసం చేశాం, ధైర్యవంతులైన మన సైనిక దళాలు రెప్పపాటులో పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టాయి" అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.గతవారం బహావల్పూర్ సమీపంలో జరిగిన ఓ మతపరమైన కార్యక్రమంలో జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన టాప్ కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ పాల్గొని భారత్ సైన్యం ఆపరేషన్‌లో మసూద్ అజార్ కుటుంబం ముక్కలైందని చెప్పిన వీడియో వెలుగులోకి వచ్చింది. అంతేకాదు, 'దేశం కోసం మేము ఉగ్రవాదాన్ని స్వీకరించి, సరిహద్దులను రక్షించుకోడానికి ఢిల్లీ, కాబూల్, కాందహార్‌లతో పోరాడుతున్నాం కానీ, అన్నింటినీ త్యాగం చేసిన తర్వాత మే 7న మౌలానా మసూద్ అజార్ కుటుంబాన్ని భారత సైన్యం చిన్నాభిన్నం చేసింది'అని కశ్మీరీ పేర్కొన్నాడు. ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7 తెల్లవారుజామున భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడులు చేసింది.

## సాయుధ పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కొందాం

ఈరోజు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ అంటేనే త్యాగాలకు, పోరాటాలకు చిరునామా అని కేటీఆర్ అన్నారు. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఆనాడు లక్షలాది మంది పోరాడితే, వేలాది మంది ప్రాణ త్యాగాలు చేశారని గుర్తుచేశారు. ఆ అమరవీరుల స్ఫూర్తితోనే నేటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య, షేక్ బందగీ, రావి నారాయణరెడ్డి వంటి ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి వినమ్రంగా నివాళు లర్పించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. గ్రూప్-1 పోస్టుల భర్తీ విషయంలో విఫలమై, నిరసన తెలుపుతున్న విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేయించడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వారిని పట్టించుకోకుండా, ప్రభుత్వం ఒలింపిక్స్ వంటి ఇతర అంశాలపై దృష్టి సారిస్తోందని ఎద్దేవా చేశారు. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఎదుర్కొని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో మళ్లీ సంక్షేమ, రైతు రాజ్యం తీసుకురావడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17ను కొందరు విమోచనం, మరికొందరు విలీనం అంటున్నారని, కానీ రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్యంలోకి సమైక్యమైన రోజు కాబట్టే తాము 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా పాటిస్తున్నామని ఆయన వివరించారు.

## హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశే మా నినాదం

విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే తమ ప్రభుత్వ ధ్యేయం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ప్రజల ఆరోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం విశాఖపట్నంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు.

### మహిళల ఆరోగ్యానికే పెద్దపీట

మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, తద్వారా రాష్ట్రం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. "మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించుకోవాలి" అని ఆయన ప్రజలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'స్వస్త్ నారీ-సశక్త్ పరివార్' కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 13,944 హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "ఈ రోజు నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు ఈ వైద్య శిబిరాలు కొనసాగుతాయి. హైబీపీ, షుగర్, ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్లతో పాటు టీబీ వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారు" అని ఆయన వివరించారు. గైనకాలజీ, ఈఎన్‌టీ, కళ్లు, డెర్మటాలజీ, సైకియాట్రీ వంటి స్పెషలిస్ట్ వైద్యుల సేవలు ఈ క్యాంపుల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

### ప్రజారోగ్యానికి భరోసా

ప్రజారోగ్య పరిరక్షణ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఈ ఏడాది ఆరోగ్య రంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్లు ఖర్చు చేస్తోంది. వైద్య ఖర్చులు పెరిగిపోయిన ఈ రోజుల్లో, పేదలకు అండగా నిలిచేందుకు యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను తీసుకొచ్చాం" అని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడే పేదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు అయ్యే చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 'ప్రాజెక్ట్ సంజీవని' ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

### మహిళాభ్యున్నతే లక్ష్యం

మహిళల సంక్షేమానికి, ఆర్థిక సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకాలను అమలు చేస్తున్నాం. డ్వాక్రా, మెప్మా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చాం" అని ఆయన పేర్కొన్నారు.

డ్వాక్రా మహిళల పొదుపు రూ.20 వేల కోట్లు దాటిందని, వారి రుణాల చెల్లింపులో క్రమశిక్షణ అద్భుతమని ప్రశంసించారు. లక్ష మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పిస్తే, ప్రధాని మోదీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తుచేశారు.

### ప్రధాని మోదీ పాలనపై ప్రశంసలు

ఈ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజున జరగడం సంతోషంగా ఉందని చంద్రబాబు అన్నారు. "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యంపై ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా దేశానికి సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు. మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలోనే భారత్ ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, 2047 నాటికి నంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ దేశానికి సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు.

### విశాఖపై వరాల జల్లు

విశాఖ నగర ప్రజల స్ఫూర్తిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. "హుద్‌హుద్ తుఫాను సమయంలో విశాఖ వాసులు చూపిన చొరవ, సేవాభావాన్ని ఎప్పటికీ మరువలేను.

విశాఖ దేశంలోనే అత్యుత్తమ నగరం, మహిళలకు అత్యంత సురక్షితమైన ప్రాంతం" అని ఆయన అన్నారు. త్వరలోనే నగరానికి గూగుల్ సంస్థ రాబోతోందని, భవిష్యత్తులో విశాఖను దేశంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు

## నిరుద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వం మనుగడ సాధించలేదు

చేసిందన్నారన్నారు. తెలంగాణ లిబరేషన్ డే సందర్భంగా హైదరాబాద్‌లోని గన్ పార్క్ అమరవీరుల స్థూపానికి నిరుద్యోగ యువతతో కలిసి నివాళులు అర్పించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకోలేదని, యువతను మోసం చేసిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు సంచలనాత్మకంగా మారాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, గ్రూప్-1, గ్రూప్-2 తదితర పోటీ పరీక్షల ద్వారా యువతకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ, మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి, కేవలం 50 వేల నియామకాలు మాత్రమే చేపట్టారని అన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2 లక్షల ఉద్యోగాలు వచ్చి మాకు న్యాయం జరుగుతుందని నిరుద్యోగులు భావించారు కానీ అనుకున్న స్థాయిలో 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు" అని ఆయన స్పష్టం చేశారు.ఇప్పుడు తెలంగాణలో 30 లక్షల మంది ఉద్యోగాల కోసం కోరుకుంటున్నారని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగ యువతకు "నేను మీతో ఉంటాను, మీ కలలు, ఆశల కోసం మద్దతుగా నిలుస్తాను. మీరు నిరాశ పడకండి" అని హామీ ఇచ్చారు. "నిరుద్యోగులకు ఓ అన్నలాగా అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. టీజీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అవకతవకలు సరి చేయకపోతే యువత తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హెచ్చరిక జారీ చేశారు. "యువత తలుచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదు. నేపాల్‌లో యువత తిరుగుబాటు చేసి ప్రభుత్వాన్ని కూల్చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. యువతతో పెట్టుకున్న ప్రభుత్వాలేవీ మనుగడ సాధించలేదు. నేపాల్ తరహాలో యువత తిరగబడి మన ప్రభుత్వాన్ని కూల్చేయడం ఖాయం" అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం జాగ్రత్తగా ఉండాలని, ఉద్యోగాల భర్తీలో హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి ఇవ్వలేదని రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ప్రభుత్వానికి, రేవంత్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఇప్పుడు నేరుగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమయింది. కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ఈ ఆరోపణలపై ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. రాజగోపాల్ రెడ్డిపై తనకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. క్రమశిక్షణా కమిటీ సుమోటోగా తీసుకుంటుందేమోనన్నారు.

## ఏపీ లిక్కర్ కేసులో మరో మలుపు

ప్రస్తుతం ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎంపీ మిథున్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయనకు న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఎన్నికల్లో ఓటు వేసిన అనంతరం, సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు తిరిగి రాజమండ్రి సెంట్రల్ జైలులో లొంగిపోవాలని కోర్టు ఆదేశించడంతో ఆయన లొంగిపోయారు. మరోవైపు, ఇదే కేసులో నిందితులుగా ఉన్న ఐఏఎస్ విశ్రాంత అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం జగన్ కు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీలకు కోర్టు గతంలోనే షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి మాత్రం బెయిల్ లభించలేదు. కాగా, ఈ కుంభకోణంలో భాగంగా ఇప్పటికే భారీ మొత్తంలో నగదు, ఆస్తులను అధికారులు జప్తు చేశారు. సిట్ పిటిషన్‌పై కోర్టు ఎలా స్పందిస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## ఈసీ కొత్త నిబంధనలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంలు)పై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈవీఎంలపై ఇప్పటి వరకూ పార్టీ గుర్తులు మాత్రమే ఉండేవి. ఇక, గుర్తులతో పాటు పోటీచేసే అభ్యర్థుల కలర్ ఫోటోలను కూడా ఉంచనున్నట్టు బుధవారం తెలిపింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈవీఎం బ్యాలెట్లపై కలర్ ఫోటోలను ముద్రించడం వల్ల ఓటర్లకు మరింత స్పష్టం వస్తుందని పేర్కొంది. ఈ కొత్త నిబంధనలు త్వరలోనే జరగనున్న బిహార్ శాసనసభ ఎన్నికల నుంచే అమల్లోకి వస్తాయని తెలిపింది. ఈసీ ప్రకారం ఓటర్లకు స్పష్టంగా కనిపించేలా ఈవీఎంలపై అభ్యర్థుల కలర్ ఫోటోను ఉంచనున్నారు. 'ఎన్నికల ప్రక్రియలను మరింత సులభతరం, పారదర్శకం కోసం, ఓటర్ల సౌలభ్యాన్ని మరింత పెంచడానికి గత 6 నెలల్లో తీసుకున్న 28 సంస్కరణల సరసన ఇది నిలుస్తుంది' అని ఈసీ తన ప్రకటనలో వెల్లడించింది.ఈవీఎంలపై పోటీచేసే అభ్యర్థుల సీరియల్ నెంబర్లు, పేర్లు ఒకే రకమైన ఫాంట్ టైప్‌లో, పెద్ద అక్షరాలలో ముద్రించినున్నారు. తద్వారా ఓటర్లు సులభంగా చదవగలిగేలా ఉంటుంది. అలాగే, ఈవీఎం బ్యాలెట్ 70 జీఎస్ఎం పేపర్‌పై ముద్రించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం పింక్ కలర్ పేపర్ (నిర్దిష్ట ఆర్జీబీ విలువలతో), ఈ అప్‌గ్రేడ్ చేసిన బ్యాలెట్ పేపర్లు బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో మొదలవుతుందని ఈసీ స్పష్టం చేసింది. కాగా, ఈవీఎంలపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తున్నారని, బ్యాలెట్ పద్దతిలోనే ఎన్నికలు నిర్వహించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏకంగా మీడియా సమావేశం ఏర్పాటుచేసి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అంతేకాదు, బీజేపీకి ఈసీ అనుకూలంగా వ్యవహరిస్తోందని, పలు రాష్ట్రాల ఎన్నికల్లో అక్రమాలు జరిగాయనేది విపక్షాల వాదన. దీనిపై రాహుల్ గాంధీ బిహార్‌లో 'ఓటు చోరీ యాత్ర' చేపట్టిన విషయం తెలిసిందే. మరోవైపు, బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై దుమారం రేగుతోంది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టవిరుద్ధమని నిర్ధారణ అయితే రద్దుచేస్తామని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించింది. ఇదే సమయంలో ఓటర్ నమోదుకు ఆధార్ కార్డును కూడా 12వ పత్రంగా తీసుకోవాలని కూడా కోర్టు స్పష్టం చేసింది. వచ్చే నెల 7న ఈ అంశంపై చివర విచారణ జరిపి, కేసును ముగిస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ అంశంపై తాము ఇచ్చే తీర్పు దేశం మొత్తానికి వర్తిస్తుందని తేల్చిచెప్పింది.

## ఎవరు పార్టీలు పెట్టినా స్వాగతిస్తాం

చరిత్రపై అవగాహన లేదంటూ ఆయన విమర్శించారు. "అసలు కవిత ఎప్పుడు పుట్టారు? ఆమెకు చరిత్ర తెలుసా?" అంటూ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ విలీన దినోత్సవానికి, కవితకు ఏం సంబంధమని ఆయన నిలదీశారు.

చారిత్రక వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అంశంపై కూడా మహేశ్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలను వ్యతిరేకించినందువల్లే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేయాల్సి వచ్చిందని ఆయన వివరించారు. అయినప్పటికీ, బీసీల హక్కుల కోసం పోరాడే నాయకుడిగా మల్లన్నను తాను గౌరవిస్తానని అన్నారు. రాజకీయాల్లో ఎవరు పార్టీలు పెట్టినా స్వాగతిస్తామని, మల్లన్న కొత్త పార్టీ నిర్ణయాన్ని కూడా ఆహ్వానిస్తున్నామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. ఇదే సందర్భంగా పార్టీ అంతర్గత వ్యవహారాలపైనా ఆయన స్పందించారు. కోమటిరెడ్డి సోదరులు తమ అభిప్రాయాలను బాహాటంగానే వెల్లడిస్తారని, కాంగ్రెస్ పార్టీలో ఆ మేరకు స్వేచ్ఛ ఉందని తెలిపారు. అయితే, ఆ స్వేచ్ఛను అలుసుగా తీసుకుని ఎవరైనా 'రెడ్ లైన్' దాటితే మాత్రం ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టంగా హెచ్చరించారు. పార్టీ క్రమశిక్షణను అతిక్రమించే చర్యలను సహించబోమని తేల్చిచెప్పారు.

## మొక్కు తీర్చుకోవడానికి 151 మేకలను బలిచ్చిన లారీ డ్రైవర్

ధర్మపురి (ప్రశ్న న్యూస్) అనారోగ్యంతో బాధపడుతుండగా అమ్మవారికి మొక్కుకున్నాడో లారీ డ్రైవర్ తాను కోలుకుని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా మారితే మేకలను బలిస్తానని ప్రత్యేక పూజలు చేశాడు. ఇటీవల కోలుకోవడంతో తన మొక్కును తీర్చుకునేందుకు 151 మేకలను బలిచ్చాడు. తమిళనాడులోని ధర్మపురి జిల్లా అత్తిమరత్తూర్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ తంగరాజ్ ఈ మొక్కు కోసం రూ. 10 లక్షలు వెచ్చించాడు. ఆరేళ్ల క్రితం అనారోగ్యం బారిన పడిన తంగరాజ్ ఎన్ని ఆసుపత్రులు తిరిగినా నయం కాకపోవడంతో బి.అగ్రహారంలోని ముత్తు మారియమ్మన్ ఆలయానికి వెళ్లి అమ్మవారికి మొక్కుకున్నాడు. తన ఆరోగ్యం కుదుటపడేలా చేయాలని ప్రత్యేక పూజలు చేశాడు. మంగళవారం ఈ మొక్కును తీర్చుకున్నాడు. ముత్తు మారియమ్మన్ ఆలయ ప్రాంగణంలో 151 మేకలను అమ్మవారికి బలిచ్చి, దర్శనానికి వచ్చిన భక్తులకు విందు భోజనం ఏర్పాటు చేశాడు.

## అవినీతి విషయంలో పాక్‌ను అన్యాయంగా నిందిస్తున్నారు

రాజకీయ నాయకులు ఇజ్రాయెల్ నుంచి బహిరంగంగా లంచాలు స్వీకరిస్తారని, అదే పని తాను చేయాల్సి వస్తే రహస్యంగా చేస్తానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఓ స్థానిక టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వివాదాస్పద ఆరోపణలు చేశారు. వివరాల్లోకి వెళితే, జియో టీవీలో జర్నలిస్ట్ షాజెబ్ ఖాన్జాదాతో జరిగిన ముఖాముఖిలో ఖ్వాజా ఆసిఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అవినీతి విషయంలో తమ దేశాన్ని అన్యాయంగా నిందిస్తున్నారని వాదించారు. అమెరికాలో రాజకీయ నాయకులు, చట్టసభ సభ్యులు ఇజ్రాయెల్, దాని లాబీయింగ్ గ్రూపుల నుంచి బహిరంగంగా ఆర్థిక సహాయం పొందుతున్నారని ఆయన ఆరోపించారు. "మమ్మల్ని లంచాలు తీసుకుంటున్నామని బదనాం చేస్తున్నారు. కానీ అమెరికా నేతలు ఇజ్రాయెల్ నుంచి బహిరంగంగానే లంచాలు స్వీకరిస్తారు. ఒకవేళ నేను లంచం తీసుకోవాల్సి వస్తే, ఎక్కడో ఓ మూలన రహస్యంగా తీసుకుంటాను" అని ఆయన అన్నారు. పాకిస్థాన్‌పై అవినీతి ఆరోపణలు వస్తున్నాయని, కానీ అమెరికాలో ఇలాంటి పద్ధతులను రాజకీయ నిధుల పేరుతో చట్టబద్ధం చేశారని ఆయన విమర్శించారు. గాజాపై ఇజ్రాయెల్ దాడులు తీవ్రతరం చేయడం, టెల్ అవీవ్‌కు అమెరికా మద్దతు పునరుద్ఘాటించడం వంటి పరిణామాల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇదే కార్యక్రమంలో, ఇస్లామిక్ దేశాలన్నీ కలిసి నాటో తరహాలో ఒక రక్షణ కూటమిని ఏర్పాటు చేయాలని కూడా ఆసిఫ్ ప్రతిపాదించారు. ఖ్వాజా ఆసిఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇది మొదటిసారి కాదు. గత నెలలో, పాకిస్థాన్‌కు చెందిన సీనియర్ దౌత్యవేత్తలలో సగం మందికి పైగా అక్రమంగా విదేశాలకు, ముఖ్యంగా పోర్చుగల్‌కు నిధులు పంపుతున్నారని ఆరోపించారు. అధికారులు విదేశాల్లో ఆస్తులు, పౌరసత్వాలు పొందుతుంటే, ఎన్నికల్లో పోటీ చేయాల్సి రావడం వల్ల రాజకీయ నాయకులకు కేవలం "మిగిలినవి" మాత్రమే దక్కుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో పురుడుపోసుకున్న కొత్త పార్టీ

అసలు పేరు చింతపండు నవీన్ కుమార్. ఆయన మొదట జర్నలిస్ట్‌గా పని చేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. రాజకీయ ప్రవేశం 2015లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2021 డిసెంబర్ 7న భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. 2023 నవంబర్ 8న మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి చేరారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు థాక్రే సమక్షంలో చేరారు. 2024లో కాంగ్రెస్ పార్టీ నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అయితే, కులగణనపై దారుణమైన విమర్శలు చేయడంతో 2025 ఫిబ్రవర్ 5న కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ అయ్యారు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు ఆరోపణలు చేస్తూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఆయన సమాధానం ఇవ్వకపోవడంతో సస్పెన్షన్ వేటు వేశారు. తన కొత్త పార్టీ బీసీ సమాజాన్ని ఏకం చేసి, వారి రాజకీయ, ఆర్థిక హక్కుల కోసం పోరాడే ప్లాట్‌ఫారమ్‌గా రూపొందించానని అంటున్నారు. బీసీల చేతిలో భూములు, సంపద మ, జకీయ అధికారం అమలు చేయడం లక్ష్యమని చెబుతున్నారు. "తెలంగాణ గడ్డ మీద బీసీలు తమకు తాముగా ఒక రాజకీయ పార్టీని తీసుకొచ్చామని బీసీలు ఏకం చేసి, వారి హక్కుల కోసం పోరాడతాము." అని ప్రకటించారు. అయితే మల్లన్న పార్టీ పెట్టడం ఇదే మొదటి సారి కాదు. 2023లో 'తెలంగాణ నిర్మాణ పార్టీ' పేరుతో కొత్త పార్టీ ప్రకటించారు, కానీ అది ముందుకు సాగలేదు. ఇప్పుడు బీసీ ఎజెండాతో కొత్తగా ప్రయత్నిస్తున్నారు. తీన్మార్ మల్లన్న రాజకీయంగా ముఖ్యమంత్రి స్థానాన్నిపొందాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో బీసీ సంఘాల కోసం సభలు నిర్వహించారు. ఇప్పుడు నేరుగా పార్టీ పెట్టడం ద్వారా బీసీల్లోని అన్ని కులాలను ఏకంగా చేసి ఆయన రాజ్యాధికారం చేపట్టాలని అనుకుంటున్నారు.

## ఒకటి నుంచి 12 తరగతుల వరకు సమూల మార్పులు

విద్యా రంగాన్ని సమూల ప్రక్షాళన చేయాలని తాము నిర్ణయించుకున్నట్లు సీఎం తెలిపారు. గతంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు భూముల పంపకం, నిధుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టేవని ఇప్పుడు పంపకానికి భూములు, తగినన్ని నిధులు లేవన్నారు. ఇప్పుడు పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరో ఆయుధం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యా రంగం ప్రాధాన్యతను గుర్తించినందునే ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ దేశంలో విశ్వ విద్యాలయాలు, ఐఐటీలు వంటి ఉన్నత విద్యా సంస్థలను స్థాపించారని గుర్తు చేశారు.మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా ఉన్న కాలంలో ఉద్యోగావకాశాలకు అనేక పరిమితులు ఉన్నాయని సీఎం అన్నారు. సరళీకృత ఆర్థిక వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత దేశ, విదేశాల్లో ఉపాధి అవకాశాలు భారీగా పెరిగినప్పటికీ విద్యాప్రమాణాలు ఆస్థాయిలో పెరగకపోవడంతో వాటిని అందిపుచ్చుకోవడంలో మనం విఫలమవుతున్నామని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కాలానుగుణంగా ఇంజినీరింగ్ కళాశాలలు వచ్చినందునే పెద్ద సంఖ్యలో సాఫ్ట్ వేర్ రంగంలో మన యువత రాణిస్తున్నారని సీఎం తెలిపారు. అయినప్పటికీ మన రాష్ట్రం నుంచి ఏటా బయటకు వస్తున్న లక్షలాది మంది ఇంజినీరింగ్ విద్యార్థుల్లో పది శాతం మందికి కూడా ఉద్యోగాలు దక్కడం లేదన్నారు. తగినంత నైపుణ్యం లేకపోవడమే అందుకు కారణమన్నారు. ఆ రంగంలో నైపుణ్యాలు పెంచడంతో పాటు ఇంకా పలు రంగాల్లో అవకాశాలు విస్తృతమైనందున ఆ అవకాశాలు అందిపుచ్చుకునేలా విద్యా రంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు.విద్యా రంగానికి భారీఎత్తున నిధులు కేటాయిస్తున్నా ఏటికేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పడుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రైవేటు పాఠశాలలు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీతో ప్రారంభిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ప్రారంభమవుతున్నాయన్నారు. నర్సరీకి ప్రైవేటు పాఠశాలలో చేరిన వారు తిరిగి ప్రభుత్వ పాఠశాలల వైపు చూడడం లేదన్నారు. విద్యార్థుల రాకపోకలు, తగిన శ్రద్ధ చూపుతారనే కారణంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారని సీఎం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు ఆ రకమైన ధీమా కల్పించగల్గితే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చుతారని తెలంగాణ విద్యా విధానం రూపకల్పనలో ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సీఎం సూచించారు.ఇప్పటి వరకు విద్యా రంగంపై తాము చేసిన కృషితోనే తాము సంతృప్తి చెందడం లేదని.. ప్రాథమిక దశ నుంచి యూనివర్సిటీల వరకు సమూల ప్రక్షాళన చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. రానున్న 25 ఏళ్ల వరకు విద్యా వ్యవస్థకు దిశానిర్దేశం చేసేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని సీఎం అన్నారు. డిసెంబరు 9వ తేదీన ఆవిష్కరించనున్న తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047లో తెలంగాణ విద్యా విధానానికి చోటు కల్పిస్తామని సీఎం వెల్లడించారు. ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక, నైపుణ్య విద్యలుగా విభజించుకొని ఇందులో ఉన్న విద్యావేత్తలు తమ అభిరుచులకు అనుగుణంగా సబ్ కమిటీలుగా ఏర్పడి అత్యుత్తమ డాక్యుమెంట్ రూపొందించాలని సీఎం కోరారు. విద్యా వ్యవస్థ వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగుల కోసం కాకుండా నిరుపేదలకు లబ్ధికలిగేలా ఉండాలని తాము ఆకాంక్షిస్తున్నామని సీఎం తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాల పేరిట విద్యార్థులను చిన్నతనం నుంచే వేరు చేస్తున్నామని దానిని రూపుమాపి అంతా ఒకటే అనే భావన కలిగించేలా విద్యాలయాల్లో అందరికీ సమాన అవకాశాలు ఉండాలని సీఎం అన్నారు. మీరు రూపొందించే తెలంగాణ విద్యా విధానం దేశానికి దిక్సూచిలా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆశించిన స్థాయిలో తెలంగాణ విద్యా విధానం అమలయ్యేందుకు వివిధ ఫౌండేషన్లు, ఎన్జీవోల సహకారం తీసుకోవాలని సీఎం సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమగ్రంగా వినియోగించుకునేలా విద్యా విధానం ఉండాలన్నారు. విద్యా విధానంపై ఎంత వ్యయానికైనా తాము వెనుకాడమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక విద్యా కార్పొరేషన్ ఏర్పాటు చేసి మౌలిక వసతులు, ప్రమాణాల మెరుగుకు ఖర్చు చేయాలని నిర్ణయించామని తెలిపారు. విద్యపై చేసే వ్యయాన్ని వ్యయంగా కాక పెట్టుబడిగా చూడాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించామన్నారు.

## భిన్నాంశాల సమాహారం 'ఓ మనిషి! ఓసారి సిగ్గుపడు గ్రంథం

**హైదరాబాద్** మానవ సమాజంలోని పోకడలను కవిత్రీకరించిన 'ఓ మనిషి !ఓసారి సిగ్గుపడు' గ్రంథంలోని భావాలు మనసుకు ఆకట్టుకునేలా ఉన్నాయని ఆచార్య కొలకనురినాక్ అన్నారు. యువభారతి కవన వేదిక,ఐఐఎంసి కళాశాల సమైక్య నిర్వహణలో సిహెచ్ నటరాజ రావు రచించిన ఓ మనిషి ఒకసారి సిగ్గుపడు కవిత సంపిటి ఆవిష్కరణ సభ ఆదివారం హైదరాబాద్ ఐఐఎంసి కళాశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ పురస్కార గ్రహీత ఆచార్య కొలకనూరు కొలకలూరి ఇనాక్ ముఖ్య అతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నటరాజీరావు కవిత్వంలో శైలి శిల్పం సామాజిక స్పృహ పుష్కలంగా ఉన్నాయన్నారు. కవితల్లో సౌందర్య ఆరాధన ప్రకృతి పట్ల ప్రేమ పాఠకులను ఆకట్టుకుంటాయన్నారు అనంతరం గ్రందకర్తను నిర్వహణ సంస్థల పక్షాన ఘనంగా సత్కరించారు. ఇదే సభలో ఆచార్య టీ గౌరీ శంకర్ ప్రసంగం డాక్టర్ సి.నారాయణరెడ్డి విరచిత విశ్వంబరపై దుశ్యరూపకంగా విలసిల్లింది. ఇంకా ఈ సభలో యువభారతి అధ్యక్షుడు వంగపల్లి విశ్వనాథం, కవనవేదిక అధ్యక్షులు చీకోలు సుందరయ్య, కార్యదర్శి రఘు శ్రీ, రంజని అధ్యక్షులు పద్మలత జయరాం ,కవి ఆచార్య పనింద్ర, జీడిగుంట వెంకట్రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు గ్రందకర్త స్పందన ప్రసంగం చేశారు

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**- ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసిన ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**
**- హాజరైన జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా**
**- జిల్లా ఎస్పీ : మహేష్ బీ గితే - పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ప్రభుత్వ విప్**





**సిరిసిల్ల / వేములవాడ (ప్రశ్న న్యూస్)** ప్రజా పాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఎగుర వేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పై వివరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రోజును తెలంగాణ ప్రజా పాలన వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నాం. 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో 60 ఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం తేదీ 09/12/2023న కొలువుదీరింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తుంది. ఈ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచి అమలు చేయడం ప్రారంభించింది. 2047 నాటికి దేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఈ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047 - 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ %-% 2047 ఉంటుంది. ఇది కేవలం ప్రణాళిక కాదు, ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పం. ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు క్లుప్తంగా మీ ముందు ఉంచుతున్నాను.

### మహిళల అభ్యున్నతే ధ్యేయంగా

ఇందిరా మహిళా శక్తిలో భాగంగా డీఆర్డీఓ,మెప్మా ఆద్వర్యంలో జిల్లాలోని ఎస్ హెచ్ జీల ద్వారా 23 ఫర్టిలైజర్ షాపులు ప్రారంభించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 7వేల 111 లక్ష్యానికి గాను ఇప్పటిదాకా 1 వెయ్యి 586 యూనిట్లను గుర్తించి 200 కోట్ల బ్యాంక్ రుణాలు ఇవ్వడం జరిగింది. శ్రీనిధి ద్వారా రూ.68 కోట్లు లక్ష్యం కాగా, ఇప్పటిదాకా రూ. 25 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. 5వేల 691 యూనిట్లు లక్ష్యం కాగా, వెయ్యి 607 యూనిట్లు గ్రౌండింగ్ చేయడం జరిగింది. చేయూత పింఛన్లు జిల్లాలో లక్ష 17 వేల 370 మంది పించన్ దారులకు ప్రతి నెలా రూ.25 కోట్ల 73 లక్షలు పంపిణీ చేయడం జరుగుతుంది.

### ఎస్ హెచ్ జీ మహిళలకు చీరలు

సిరిసిల్లలోని నేతన్నలకు చేతి నిండా పనితో భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 64 లక్షల 70 వేల మందికి పైగా ఉన్న ఎస్ హెచ్ జీ సభ్యులకు ఏడాదికి ఉచితంగా రెండు ఏకరూప చీరల కోసం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల మరమగ్గాలకు కేటాయించడం జరిగినది. దీని ద్వారా జిల్లాలోని మరమగ్గాల ఆసాములు, కార్మికులు, అనుబంధ కార్మికులకు 8 నుంచి 10 నెలల వరకు ఉపాధి దొరుకుతున్నది.

సన్న బియ్యం పంపిణీ: పీడీఎస్ వ్యవస్థ పేదల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించింది. రాష్ట్రంలో 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం అందించడం జరుగుతున్నది. లక్ష 77 వేల 851 కుటుంబాలు, 5 లక్షల 35 వేల 920 మందికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతున్నది.

### నూతన రేషన్ కార్డులు

జిల్లాలో కొత్తగా 14 వేల 75 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. 30 వేల 376 మంది కుటుంబ సభ్యుల పేర్లు ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో చేర్చడం జరిగింది. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది.

### రైతు రుణమాఫీ

గతేడాది ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25 లక్షల 35 వేల మంది రైతులకు, రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేసి.. కొత్త చరిత్ర సృష్టించడం జరిగింది.

### ఇందిరమ్మ రైతు భరోసా

ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించి, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేయడం జరిగింది. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు, అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించడం జరిగింది. జిల్లాలో 393 మంది రైతుల కుటుంబాలకు 18 కోట్ల రూపాయలు బీమా కింద పంపిణీ చేశాము. రైతు భరోసా కింద లక్ష 26వేల 278 మంది రైతులకు.. 149 కోట్ల 27 లక్షల రూపాయలు పంపిణీ చేశాము. 47 వేల 977 మంది రైతులకు 381 కోట్ల 45లక్షల రుణ మాఫీ చేశాము. రాష్ట్రంలో 7 వేల 178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నామని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతున్నది. దీని కోసం రూ.16 వేల 691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లించడం జరుగుతున్నది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి రూ. లక్ష 13 వేల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసింది.

### ఇందిరమ్మ ఇండ్లు

తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3వేల 500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయడం జరిగింది. దీనికి రూ.22 వేల 500 కోట్లు వెచ్చించడం జరుగుతున్నది. జిల్లాలో 12 వేల 623 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 7 వేల 927 ఇండ్లు సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు, మిడ్ మానేర్ ముంపు గ్రామాల ప్రజలకు 4వేల 696 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మంజూరు చేసింది. 10వేల 234 ఇంటి నిర్మాణ మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేయగా, 5 వేల 305 గృహాలకు లబ్దిదారులు ముగ్గు పోయడం జరిగింది. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ. 38 కోట్లకు పైగా నేరుగా జమ చేసింది.

మహాలక్ష్మీ పథకం: ద్వారా ఆడబిడ్డలకు రూ.6 వేల 790 కోట్లు ఆదా అయ్యింది. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం మొత్తంగా రూ. 46 వేల 689 కోట్లు సమకూర్చింది. జిల్లాలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు 119 కోట్ల 50 లక్షల రూపాయల విలువైన 315 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేశారు.

### గృహజ్యోతి పథకం

మార్చి 2024 నుంచి ఆగస్ట్ 2025 వరకు మొత్తం 17 లక్షల 52 వేల జీరో కరెంట్ బిల్లులు జారీ చేసి, రూ. 67 కోట్ల 70 లక్షల లబ్ది చేకూర్చాము. జగ్గారావుపల్లి,పద్మనగర్, పాపయ్యపల్లి,గుండారం, తిప్పాపూర్(వేములవాడ)లో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాల కోసం ఎన్.పీ.డీ.సీ.ఎల్ కు ప్రతిపాదనలు పంపించడం జరిగింది.

### వైద్యారోగ్య శాఖ

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో వైద్యారోగ్యంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేయడం జరిగింది. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచగా, డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి ఆగస్ట్ 2025 వరకు 24 వేల 154 మంది రోగులు రూ. 62 కోట్ల విలువైన ఆపరేషన్లు, ఇతర వైద్య సేవలు పొందడం జరిగింది. జిల్లాలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఇప్పటిదాకా 4వేల 795 చెక్కుల ద్వారా రూ. 16కోట్ల 85 లక్షలు, అలాగే 275 ఎల్ఓసీల ద్వారా రూ. 5 కోట్ల సాయం అందజేయడం జరిగింది.

### మత్స్య శాఖ

ధర్తి అబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంపిక చేసిన రుద్రంగి, వీర్నపల్లి నుంచి గిరిజన ప్రాంతాల లబ్దిదారుల నుంచి 82 మంది దరఖాస్తులు ప్రక్రియలో ఉన్నాయి.

### ఉద్యోగాల భర్తీ

యువతను రక్షించుకుంటేనే తెలంగాణకు భవిత. యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నాం.ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీ.జీ.పీ.ఎస్సీని సంస్కరించాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగింది. అలాగే భూ భారతి అమలులో భాగంగా జిల్లాలో అవసరమైన గ్రామ పాలన అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమించడం జరిగింది.

పోటీ పరీక్షల్లో రాణించేలా: జిల్లాలోని విద్యార్థులు జాతీయస్థాయిలో పోటీ పరీక్షలకు సిద్ధం చేసేలా 39 రెసిడెన్షియల్ విద్యాలయాల్లో అన్ అకాడమీ సంస్థ ద్వారా 25 లక్షల రూపాయలతో ఐఐటీ ఫౌండేషన్, ఐఐటీ-జేఈఈ, నీట్-యూజీ మెడికల్ ఆన్లైన్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతున్నది. మొత్తం 13 వేల 564 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు.

పనుల జాతర: జిల్లాలోని 12 మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో పనుల జాతర కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. ఉపాధి హామీ పథకం, ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాల్లో రూపాయలు 7 కోట్ల 80 లక్షల విలువ గల 258 పనులు చేపట్టడం జరుగుతున్నది.

### చివరి ఆయకట్టుకు నీరు అందించేలా

తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని, కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీపడమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు,రాధాబాయి, ఏఎస్పీ చంద్రయ్య,డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,తదితర శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న తెలంగాణ - అమరవీరులకు నివాళులు

**- ప్రధాని మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం**
**- భాజపా మండలాధ్యక్షులు : ఎడపల్లి పర్శరాం**
**- బోయినిపల్లి లో ఘనంగా "తెలంగాణ విమోచన దినోత్సవం"**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** నిరంకుశ నిజాం పాలన కబంధహస్తాల నుండి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను పొందిన చారిత్రాత్మక రోజు సెప్టెంబర్ 17. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం గ్రామాల వారీగా జాతీయ జెండా ఆవిష్కరణతో నిర్వహించారు. మండల కేంద్రంలో భాజపా మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "1947లో భారత్ స్వాతంత్ర్యం సాధించినా, తెలంగాణ ప్రజలకు నిజాం పాలనలోని రజాకారుల క్రూరకాండల నుంచి విముక్తి లభించడానికి మరో 13 నెలలు పట్టింది. సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఉక్కు సంకల్పం,భారత సైన్యం ధైర్య సాహసాలు,రైతాంగ పోరాటం మూలంగా తెలంగాణ స్వేచ్ఛ పొందింది" అని పేర్కొన్నారు.ఇక ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి,రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహా చారి,పూర్వ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, బొంగాని అశోక్ గౌడ్, భోగోజి గంగాధర్ చారి,జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి,తదితర బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్**
**- సిరిసిల్ల అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీలో స్వస్థ్ నారి,సాశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం**
**- నిక్షయ్ మిత్ర కింద 10 మందికి పోషకాహారం పంపిణీ**



**సిరిసిల్ల / వేములవాడ (ప్రశ్న న్యూస్)** మహిళలు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఈ నెల 17 వ తేదీ నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు నిర్వహించనున్న "స్వస్థ్ నారి,సాశక్త్ పరివార్ అభియాన్" సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పీ హెచ్ సీలు,అర్బన్ హెల్త్ సెంటర్,ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్,బస్తీ దవాఖానాల్లో ప్రత్యేక వైద్య నిపుణులతో ఆరోగ్య పరీక్షలు చేస్తారని వివరించారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలన్నారు.మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి,సంక్షేమ శాఖ అధికారి,ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి,ఎస్టి,బీసీ,మైనారిటీ గురుకులాల్లోని బాలికలందరికీస్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఆరోగ్య పరీక్షలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్య శిబిరాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి సమన్వయంతో పని చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో "ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం" అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులచే కంటి పరీక్షలు,చెవి ముక్కుగొంతు, రక్తపోటు,డయాబెటిస్,దంత పరీక్షలు,నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్,గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్ష, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తామని, ప్రజల భాగస్వామ్యంతో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, నిశ్చయిమిత్ర వాలంటరీలు రిజిస్ట్రేషన్లు చేస్తారని వివరించారు. టీబీ నియంత్రణకు నిక్షయ మిత్ర ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అనంతరం పది మందికి టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లు పంపిణీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట ఫలితమే విలీనం

**- ప్రపంచ చరిత్రలో మహోన్నతమైన ప్రజా పోరాటం తెలంగాణ సాయుధ పోరాటం: సీపీఐ రచ్చ కిషన్**



**మేడిపల్లి (ప్రశ్న న్యూస్)** మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ చౌరస్తాలో మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట విలీనం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ సాయుధ పోరాట వీరులకు జోహార్లు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న, రాగా హైదరాబాద్ సంస్థానంలో1948 సెప్టెంబర్ 17న దాదాపు ఒక సంవత్సరం తరువాత మువ్వన్నెల జెండా ఎగిరింది. ఆ నడుమ కాలంలో ప్రజోద్యమం ఉధృతంగా కొనసాగుతున్న క్రమంలో ఆంధ్ర మహాసభ ప్రతినిధిగా రావి నారాయణరెడ్డి, కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధిగా బద్దం ఎల్లారెడ్డి,ఎఐటియుసి ప్రతినిధిగా మద్దూం మహిమద్దీన్ లు 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటానికి పిలుపునిచ్చినారు. నిజాం నవాబులకు భూస్వాములకు, ప్రైవేట్ సైన్యం గా ఉన్న ఖాసీం రాజ్వి నేతృత్వంలోని రజాకార్లపై ప్రజలు ఎర్రజెండా పట్టుకొని తిరగబడ్డారు. వారికి తుపాకి గుళ్ళకు, ఒడిసెతో, కారాలతో ఎదురు తిరిగారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ దళాలు ప్రజలకు దిశా నిర్దేశం చేస్తూ దొరలకు, భూస్వాములకు కబంధ హస్తాల నుంచి ఒక్కొక్క గ్రామాన్ని విముక్తి చేస్తూ 3 వేల గ్రామాలలో 10 లక్షల ఎకరాలను ప్రజలకు పంచిన ఘన చరిత్ర ఆ పోరాటానిది. దాదాపు 4,500 మంది తెలంగాణ నేల తల్లికి అర్పణ చేసి పోరాట సమిదలై తెలంగాణ నేలను ఎర్రటి నేలగా మార్చి నెత్తుటి అక్షరాలతో చరిత్రలో లిఖించారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మేడిపల్లి మండల సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శిలు సిహెచ్ మాధవి, జి నాగరాజు, ఏఐటిసి మండల కార్యదర్శి దండు రమేష్, బి కే ఎం యు మండల కార్యదర్శి కే మహాలక్ష్మి, మండల కౌన్సిల్ సభ్యులు ఇస్తారి, సోమరాజు,సరిత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర కీలకం

**- విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం మండలాధ్యక్షులు : ఉదారి నరసింహా చారి**
**- బోయినిపల్లిలో ఘనంగా 'విశ్వకర్మ జయంతి" వేడుకలు**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో,ఘనంగా జరిగాయి.

విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఉదారి నరసింహ చారి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నరసింహా చారి మాట్లాడుతూ, విశ్వకర్మ భగవానుడు సృష్టికర్తగా,కళల తండ్రిగా అవతరించి వాస్తుశాస్త్రం, శిల్పకళ,దేవాలయాల నిర్మాణానికి మార్గదర్శకుడయ్యారని, విశ్వబ్రాహ్మణులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు,సభ్యులు పాలోజు జగదీశ్వర చారి,బోగోజి గంగాధర్ చారి,నర్సింగోజు నాగభూషణ్,కనపర్తి హాన్మాండ్లు,భోగొజి భూమయ్య,మొగులోజి లక్ష్మీరాజం,అక్కపల్లి శంకరయ్య,రాజూరి కిరణ్, తుమ్మలపల్లి కిరణ్, ఎద్దులాపురం ప్రభాకర్,రావుల సదానందం,సంకోజు రాజేందర్,బోగోజి ప్రసాద్, నర్సింగోజు హాన్మాండ్లు,ఆ రాజురి రాములు, మొగులోజి రమేష్,ఉదారి రమేష్, మొగులోజి రజినీకాంత్, మొగులోజి ఆంజనేయులు, చెలిమెర రమేష్,కనపర్తి సత్తయ్య,బోగోజి సత్తయ్య తదితరులు

## తక్కువ ధరలో టూర్ ప్యాకేజీని అందిస్తున్న టీజీఎస్ఆర్టీసీ

**- వేములవాడ బస్ డిపో మేనేజర్ : శ్రీనివాస్**
**- వేములవాడ బ్రాహ్మణ మహిళలకు దైవదర్శన భాగ్యం కలిగించిన టీజీఎస్ఆర్టీసీ**




**వేములవాడ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో టిజిఎస్ఆర్టిసి ఎండి వి.సి. సజ్జనార్ ప్రవేశపెట్టిన టూర్ ప్యాకేజీ సౌకర్యంతో వేములవాడ పట్టణానికి చెందిన పలువురు బ్రాహ్మణ మహిళలు దైవ దర్శన యాత్రను చేపట్టారు.ఈ టూర్ ప్యాకేజీ లో భాగంగా వారు వేములకొండ గుట్ట,శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని ఏకాదశి సందర్భంగా దర్శించుకున్నారు. అదేవిధంగా యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి, స్వర్ణగిరి,సురేంద్రపురి వంటి దేవాలయాలను కూడా భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా బ్రాహ్మణ మహిళల తరపున ప్రతాప చందన మాట్లాడుతూ %-%"తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ" అందిస్తున్న "టూర్ ప్యాకేజీ" ద్వారా అతి తక్కువ ధరలో ఇన్ని దేవాలయాలు దర్శించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఇందుకు టీజీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ కు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు.అనంతరం వేములవాడ డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ"వేములవాడ ప్రజలు టిజిఎస్ఆర్టిసి టూర్ ప్యాకేజీని వినియోగించుకోవడం పట్ల సంతోషంగా ఉంది. తక్కువ ఖర్చుతో యాత్రలకు వెళ్లే వారికి ఎల్లవేళలా సహకరిస్తాం, అవసరమైన బస్సులను ఏర్పాటు చేస్తాం" అని తెలిపారు.


## కండ్లకోయలో జాతీయ పతాకం ఆవిష్కరణ



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోనీ కండ్లకోయ లో గుండ్లపోచం పల్లి మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ దామన్నగారి ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిఎసిఎస్ వైస్ చైర్మన్ దామన్నగారి నరహరి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ కర్రోల్ల సంతోష్, కందాడి శశిధర్ రెడ్డి, బొక్క శిశిధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వీరస్వామి ,ఎర్రోల్ల శ్రీనివాస్, యంబ రాజేందర్,దామన్నగారి సందీప్, బణపురం శ్రీనివాస్, ఎర్రోళ్ళ హరి బాబు, ఎర్రోల్ల నర్సింగ్ రావు, సత్తారీ కిషోర్, నారాయణ స్వామి, సంజీవ ,ఎర్రోల్ల మహేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చిన్న పిల్లల
## ఉబ్బకాయ అవగాహన మాసం

**- పలు కార్యక్రమాలలో మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ విద్యార్థులు**



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** జాతీయ చిన్న పిల్లల ఊబకాయ అవగాహన మాసం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు, గ్రామాలలోని కుటుంభాలలో ప్రత్యేక సర్వే నిర్వహించడం తో పాటూ ఊబకాయం పై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మెడిసిది ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. సెప్టెంబర్ మాసాన్ని జాతీయ చిన్న పిల్లల ఊబకాయ అవగాహన మాసం గా నిర్వహిస్తారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మెడిసిటీ ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లోని చిన్న పిల్లల (పీడియాట్రిక్) వైద్య విభాగం వారు పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా 11 సెప్టెంబర్ న వైద్య కళాశాలలో వైద్య విద్య అభ్యసిస్తున్న గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ప్రత్యేక పోస్టర్ ను ప్రదర్శించే పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నింటిలోనూ ప్రొఫెసర్ శివరామకృష్ణ, ప్రెసిడెంట్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ వారితో పాటూ ప్రొఫెసర్ డా. దేవేంద్ర సింగ్ నేగి, ప్రిన్సిపాల్, మెడిసిటి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ %–% డా. సి గీత, డైరెక్టర్, మెడికల్ అడ్మినిస్ట్రేషన్ %–% ప్రొఫెసర్ డా. సుదర్శన్ రాజ్, విభాగాధిపతి, పీడియాట్రిక్ విభాగం, మెడిసిటీ ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ %–% డా. ఈనాక్షి, విభాగాధిపతి, కమ్యూనిటీ మెడిసన్ విభాగం, మెడిసిటీ ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ తో పాటూ వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ మరియు పారా మెడికల్ సిబ్బంది తో పాటూ గ్రామస్థులు, పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో జాతీయ విమోచన దినోత్సవం



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** తెలంగాణ విమోచన దినం సందర్భంగా మేడ్చల్ నగరంలో జాతీయ పతాకావిష్కరణ భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు జల్లి శైలజా ఆధ్వర్యంలో నిర్వహించారు. . ఈ సందర్భంగా బిజెపి మేడ్చల్ మున్సిపల్ జిల్లా అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతవిమోచన కొరకు, తెలంగాణ ప్రాంతాన్ని ముస్లిం రాజ్యాంగ మార్చాలానే నిరంకుశ నిజాం రజాకార్ల పై పోరాటం చేసి అమరులైన ఆస్థిపాస్తుల మాన ప్రాణాలు అభం శుభం తెలియని సర్వస్వం కోల్పోయినా లక్షల త్యాగధనులకు తెలంగాణ ప్రజల అశ్రునివాళ్లు తెలుపుతున్నామన్నారు. రాష్ట్ర బిజెపి నేత పాతూరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ త్యాగదనుల తెలంగాణ ప్రజల ఆత్మ అభిమానం తాకట్టు పెట్టి ముస్లిం మైనార్టీ ఓట్ల కోసం కక్కుర్తి పడి తెలంగాణ స్వాభిమానం తెలంగాణ విమోచన దినం జర పకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా
## ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**
**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** జగిత్యాల కలెక్టరేట్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ ముఖ్యతిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అధికార అనధికారులకు ప్రజా పాలనా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత లు కలిసి రాష్ట్ర బీ. సీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ గారికి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. వేడుకల్లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, రాజా గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

### సెంట్ పీటర్స్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థిని
## గీతికకు అరుదైన గౌరవం



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మగూడలోని సెంట్ పీటర్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని గీతిక జాతీయ స్థాయి "యోనెక్స్-సన్‌రైజ్ ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2025" కు ఎంపిక అయ్యారు. ఈ పోటీలు ఈ నెల 21 నుండి 28 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి నగరంలో జరుగనున్నాయి. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి టి.వి. రెడ్డి డైరెక్టర్లు సరోజా రెడ్డి , అనురాగ్ రెడ్డి , పీఆర్‌వో రవి సుధాకర్ శారీరక విద్యాశాఖాధిపతి డా. కె. వెంకటనారాయణ, ఫిజికల్ డైరెక్టర్లు గీతిక విజయాన్ని అభినందించారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలో సెంట్ పీటర్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడం సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రత్యేకత అని పేర్కొన్నారు.

## "ప్రజా పాలన దినోత్సవం"కాంగ్రెస్ ఓటు రాజకీయం

- భాజపా రాష్ట్ర నాయకులు : ప్రతాప రామకృష్ణ
- తెలంగాణ కు నిజమైన విముక్తి 1948 లోనే లభించింది
- భాజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్
- రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసిన వికాస్
- వేములవాడలో బీజేపీ ఆధ్వర్యంలో మోడీ జన్మదినం - విమోచన దినోత్సవ వేడుకలు





**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు,తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉదయం రాజన్న గుడిలో ప్రత్యేక పూజలు, జంట కోడెల మొక్కులు చెల్లించి, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. తరువాత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, 25 మందికి పైగా యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ పాల్గొని రక్తదాతలను సత్కరించారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మోడీ పుట్టినరోజు వేడుకలను ప్రజాపయోగకరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. యాచకులకు,అన్నార్థులకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించగా,భాజపా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ కలియుగ శివాజీ, హిందూ బంధువైన మోడి పుట్టినరోజును ఘనంగా జరుపుతున్నామని తెలిపారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో దేశానికి సేవలు అందించాలని రాజన్నను ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తూ, రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17న నిజమైన విముక్తి లభించిందని పేర్కొన్నారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపకుండా ప్రజా పాలన దినోత్సవం పేరుతో ఓటు రాజకీయాలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఈ రెండు బృహత్కర కార్యక్రమాల్లో భాజపా పట్టణ కమిటీ సభ్యులు,జిల్లా-రాష్ట్ర నాయకులు,బూత్ అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటే దేశం శక్తివంతంగా ఉంటుంది



**అమీర్ పేట (ప్రశ్న న్యూస్)** మహిళల ఆరోగ్య పరిరక్షణను వైద్య సేవల ద్వారా మెరుగు పర్చుతు వారి కుటుంబాలను శక్తివంతం చేసే దిశగా ముందడుగు వేయాలని రాష్ట్ర క్షయ నియంత్రణాధికారి, రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఏ. రాజేశం అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృఢమైన లక్ష్యంతో స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ పేరున రూపొందించిన బృహత్తర కార్యక్రమాన్ని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబరు 2 వరకు దేశ వ్యాప్తంగా నిర్వహించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులు, ఆయుష్మాన్ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ప్రత్యేక వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తు ప్రజలకు వైద్యసేవలను మరింత చేరువ చేయనున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ పటిష్టవంతమైన చర్యలు చేపట్టనుందని తెలిపారు.

### స్వస్థ్ నారీ - సశక్తి పరివార్ అభియాన్ ద్వార లభ్యమయ్యే సేవలు

ఈ కార్యక్రమం క్రింద గ్రామాల నుండి పట్టణాల వరకు ఆస్పత్రులు, ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్న వైద్య శిబిరాల్లో మహిళలకు కంటిపరీక్షలు, ఈఎన్టీ, దంత, సైకియాట్రీ, డెర్మటాలజీ రంగాల్లో వైద్య సేవలు అందించబడతాయి. అలాగే హిమోగ్లోబిన్ స్థాయి, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. అలాగేగర్భిణి మహిళలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, చిన్నారులకు అవసరమైన టీకాలు అందజేస్తారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు పౌష్టికాహారం ప్రాధాన్యతను గురించి ప్రజలకు అవగాహన కల్పించబడుతుందని డాక్టర్. ఏ.రాజేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. నవీన్ కుమార్, ఫారుక్, లక్ష్మీనారాయణ, ప్రవీన్ కుమార్, లతీఫ్, సంతోజు రవికుమార్, మహబుబ్ అలీ,యాసీన్, ఖాధర్, నసీర్, సంగం. సుధాకర్, ఏ. సుధాకర్, రవి, ప్రదీప్, సాయి, రామలక్ష్మీ, హరిక, రాధిక, స్వప్న, జ్యోతి, తదితరులు పాల్గోన్నారు.

## విమోచన దినోత్సవం స్వాతంత్ర్యానికి, సమాన హక్కులకు గుర్తింపు

- మోదీ దేశభక్తి,సేవా భావాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సంక్షేమానికి కృషి చేయాలి
- భాజపా మండలాధ్యక్షులు : పంజాల ప్రశాంత్ గౌడ్
- భాజపా శ్రేణుల ఆధ్వర్యంలో మధురానగర్ లో తెలంగాణ విమోచన దినోత్సవం %-% మోదీ జన్మదిన వేడుకలు



**గంగాధర (ప్రశ్న న్యూస్)** గంగాధర మండలంలోని మధురానగర్ లో బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని,ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు వేముల గంగయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. తరువాత భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మధురానగర్ గ్రామ బీజేపీ శాఖ తరఫున బూత్ అధ్యక్షులు ముదాం అనిల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,స్వీట్లు పంచి,వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, బీజేపీ మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సదలా భాస్కర్, తూమ్ నారాయణ, వొడ్నాల రాజు, అర్ష రాజు, తూమ్ కరుణాకర్, ముదాం అనిల్ కుమార్, పెంచాల రాములు, బైరి ప్రభాకర్ రెడ్డి, ఆదిపెల్లి పృథ్వి గౌడ్, గాలిపెల్లి శ్రీనివాస్, పెరుక భాస్కర్, దయ్యాల ప్రణయ్ కుమార్, గుండా అఖిల్, బల్వాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాజపా గంగాధర మండలాధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ, "తెలంగాణ విమోచన దినోత్సవం మన రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్యానికి, సమాన హక్కులకు గుర్తింపు ఇచ్చే రోజు. మనం ఈ చరిత్రను గుర్తు పెట్టుకుని భవిష్యత్ తరాలకు ఈ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాన్ని తెలియజెప్పాలి. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఆయన సూచించిన దేశ భక్తి, సేవాభావాన్ని మనం స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ రోజు ప్రజల సంక్షేమానికి కృషి చేయాలి" అని అన్నారు. మధురానగర్ గ్రామంలో రెండు వేడుకలు ఘనంగా నిర్వహించడంతో బీజేపీ నేతలు,కార్యకర్తలు ఉత్సాహంగా హర్షం వ్యక్తం చేశారు.

## దేవతల వాస్తు శిల్పి సకల చరాచర సృష్టికి మూలం విశ్వకర్మ భగవానుడు

- తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం పూర్వ అధ్యక్షులు : పొలాస నరేందర్
- వేములవాడ లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు




**వేములవాడ (ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో, బాగవంతరావునగర్‌లోని సంఘ కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. యజ్ఞగుండాల వద్ద పూజలు,యజ్ఞాలు నిర్వహించి,భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం పూర్వ అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ, దేవతల వాస్తు శిల్పి,సకల చరాచర సృష్టికి మూలకారకుడు విశ్వకర్మ భగవానుడు అని ఆయన విశిష్టతను వివరిస్తూ,ఆయన సృష్టించిన పుష్పక విమానం, సుదర్శన చక్రం, ద్వారక, హస్తినపురం, సువర్ణలంక, ఇంద్రప్రస్థం వంటి కట్టడాలు ఆయన ప్రతిభకు నిదర్శనమని అన్నారు. వ్యాపారం, శుభకార్యాలు విశ్వకర్మ జయంతి నాడు ప్రారంభిస్తే శుభాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గిన్నెల శ్రీనివాస్,చందనం శ్రీను, పొలాస ఆదినారాయణ, మేడారం రవీందర్,పొలాస శంకరయ్య,శివ ప్రసాద్, కనపర్తి సత్తయ్య, హ్యాన్మాండ్లు, జ్ఞానేశ్వర్, దేవనా చారి, చందనం ప్రసాద్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పురస్కారాలు ప్రదానం



**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో దుబ్బాక ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉల్లాస్ ట్రస్ట్ వారి తరపున అశ్విన్ దంపతులు మండలంలోని 9,10 తరగతులు చదివే 60 మంది విద్యార్థులకు 1000 చొప్పున ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. ఎం ఇ ఓ రమేష్ , పీఆర్టీయూ అధ్యక్షుడు వెంకట్ రాజారెడ్డి సారథ్యం లో ఈ సారి మరో 2 పాఠశాలలకు ప్రోత్సాహం అందజేసినట్లు ఉల్లాస్ ప్రతినిధి అశ్విన్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు , విద్యార్థులు అశ్విన్ ,స్వప్న దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రాజారెడ్డి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**పాపన్నపేట్(ప్రశ్న న్యూస్)** పాపన్నపేట్ మండలం కొడపాక కాంప్లెక్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోతెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కొండవీటీ ఆరోగ్యం జి హెచ్ ఎం కార్యక్రమంలో పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూతెలంగాణ ప్రజా పాలనా దినోత్సవము జరుపుకుంటున్న శుభ సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజా పాలనా వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు మరియు స్వాతంత్ర్య సమరయోధులు అందరికీ నా జోహార్లు అర్పిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు. తెలంగాణ ప్రాంతం భారతీ యూనియన్ చేరి ప్రజా పాలన మొదలై నేటికి 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, ఉద్యమకారులకు విద్యార్థినీ, విద్యార్ధులకు, ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది

- పేదింటి ఆడ పిల్లల పెళ్లిళ్ల కోసం భరోసా ఇస్తున్న కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు
- లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్( ప్రశ్న న్యూస్), బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలకు సంబంధించిన 45 లక్షల చెక్కులను అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పేదింటి ఆడపిల్లల కుటుంబాల్లో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలతో కళ్యాణ గంటలు మోగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు నీరటి రాజు, పిఎసిఎస్ చైర్మన్ బొమ్మ దవణాకర్ గౌడ్, ప్రభు సాగర్, ఏఎంసీ నార్సింగ్ డైరెక్టర్ అనగౌని శ్రీకాంత్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్, ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్, పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఫక్రుద్దీన్, మాజీ కౌన్సిలర్లు అజయ్, కుమార్ శ్రీనివాస్ గౌడ్ ప్రవీణ్ గౌడ్ , మాజీ సర్పంచులు రమేష్ యాదవ్ జగన్ గౌడ్ రవి విద్యాల అశోక్ యాదయ్య నరేష్ ప్రభాకర్ మనోజ్ ఆనంద్ వివిధ గ్రామాల ప్రజలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ బి ఆర్ ఎస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

- నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకోవాలి
- బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి,



**రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్)** నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుల త్యాగాలను మరువరాదని రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని హుడా కాలనీలో గల టిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఎంతో మంది త్యాగదనులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేశారని ఒక నిరంకుషత్వ రాజరికనికి చరమగీతం పాడడం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వం ఈ విషయంలో పట్టించుకోకపోవడం తో ప్రజలు ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాల పట్ల తీవ్ర నిరాశ నిస్పృహల్లో ఉన్నారని విసిగిపోతున్నారని తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలో ఉందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరల తెరాస ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు మంచెర్ల మోహన్ రావు బూర్కుంట సతీష్ శ్రీనివాస్ దీప మల్లేష్ రాజేందర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బహిరంగ సభకు తరలివెళ్లిన సీపీఐ నాయకులు

- సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి : కడారి రాములు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలను పురస్కరించుకొని సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి కడారి రాములు ఆధ్వర్యంలో బుధవారం సీపీఐ నాయకులు హైదరాబాదులో ఈనెల 11 నుండి బుధవారం వరకు నిర్వహిస్తున్న సభలలో భాగంగా బంజారాహిల్స్ లోటస్ క్యాంపులో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు తరలివెళ్లారు. హైదరాబాద్ తరలివెళ్లిన వారిలో సిపిఐ మహిళా సమ్మె జిల్లా నాయకురాలు కెవి అనసూర్య, సిపిఐ జిల్లా నాయకులు డి హెచ్ పి హెచ్ కోరేపు, క్రాంతి జిల్లా కౌన్సిల్ సభ్యులు కోకపల్లి శాంత కుమారి,చిన్న కొమురయ్య, పెంట రాజేశం, గంగన్ మల్లేశం,పండుగ చంద్రయ్య, మావిడాల తిరుపతి,తదితరులు ఉన్నారు.

# కిసాన్ సారథి రైతుల వారధి



ఎల్లారెడ్డిపేట(ప్రశ్న న్యూస్) తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (జిల్లా ఏరువాక కేంద్రం) కరీంనగర్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామములో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త డా.కె. మదన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన "కిసాన్ సారథి" మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. డా. కె. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయం లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని మంచి దిగుబడులు పొందాలని సూచించారు. అలాగే రైతులు కిసాన్ సారథి టోల్ ఫ్రీ నెంబర్ 14426, 18001232175 కి కాల్ చేసి పంటలలో తమకున్న సమస్యలను నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడి నివృత్తి చేసుకోవచ్చు. అలాగే ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి పి.జె.టి.ఎ.యూ. యూట్యూబ్ ఛానల్ మీద రైతులకు అవగాహన కల్పించారు. తదుపరి తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ డా. హరికృష్ణ, వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. ఇ. రజనీకాంత్ రైతులు సాగు చేస్తున్న పంటలలో ఎరువుల యాజమాన్యం, పురుగులు, తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించారు. ఆ తరువాత రైతుల సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. తదనంతరం రైతులు సాగు చేస్తున్న విత్తనోత్పత్తి క్షేత్రాలను పరిశీలించి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారి వైష్ణవి, రావేప్ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# నాగారంలో స్వచ్ఛ ఈ సేవ కార్యక్రమం ర్యాలీ



నాగారం(ప్రశ్న న్యూస్) స్వచ్ఛతా హీ సేవా, తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని నాగారం పురపాలక సంఘంలో ప్రత్యేకంగా ర్యాలీ ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని మునిసిపల్ అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం, తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ను పురస్కరించుకొని, నాగారం పురపాలక సంఘంలో శుభ్రత, ప్రజాపాలన పై వివిధ ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయని మునిసిపల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాలు పురపాలక సంఘం కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. కమిషనర్ జెండా ఆవిష్కరణ చేసి, స్వచ్ఛత ప్రతిజ్ఞను పురపాలక సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల, యువతతో కలిసి పఠించారన్నారు. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధులలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించామని తెలిపారు. పట్టణంలోని రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భవనాల పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి చెత్త తొలగింపు, శుభ్రత చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రత మన బాధ్యత మాత్రమే కాదు, మన సంస్కృతిలో కూడా ఒక ముఖ్య భాగం ప్రతి పౌరుడు పరిశుభ్రతకు కట్టుబడి ఉంటేనే ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ సంతోష్ కుమార్, మేనేజర్ సురేష్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ నాగేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ బి. శ్రవణ్ కుమార్ సహా మున్సిపాలిటీ సిబ్బంది, గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆలయ ఈఓ రమాదేవి



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ ఆవరణలో బుధవారం ఆలయ ఈఓ రమాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఈఓ మాట్లాడుతూ, "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ప్రతి ఒక్కరికి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యులుగా మారడానికి గుర్తింపు. మనందరూ సేవా మనోభావంతో ముందుకు రావాలి" అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు,తదితర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యులయ్యేందుకు గుర్తింపు

- బోయినిపల్లి ఎంపీడీఓ : భీమా జయశీల



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బోయినిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఎంపిడిఓ భీమా జయశీల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం జయశీల మాట్లాడుతూ, "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ప్రతి ఒక్కరికి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యుడిగా మారడానికి గుర్తింపు. మనందరూ సేవా మనోభావంతో ముందుకు రావాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,నల్ల మోహన్, తదితర కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతి రిజిస్ట్రేషన్ కోసం 10వేలు లంచం డిమాండ్

- ఏసీబీకి చిక్కిన తహసీల్దార్, ఆర్ఐ, ధరణి ఆపరేటర్




**తల్లాడ సెప్టెంబర్ 17(ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దాడులు, సోదాలు కొనసాగుతున్నా.. లంచాలకు అలవాటు పడిన అధికారుల తీరు మారట్లేదు. 15 గుంటల భూమి భూభారతి రిజిస్ట్రేషన్ కోసం 10వేలు లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్‌ను ఏసీబీ అధికారులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ లో ఈ ఘటన చోటు చేసుకుంది. దీనికి సంబందించిన వివరాల్లోకి వెళితే ఏసీబీ ఏసీపీ వై రమేష్ నేతృత్వంలో తల్లాడ తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఏసీబీ దాడులు నిర్వహించారు. భూభారతి రిజిస్ట్రేషన్ కోసం ఓ రైతు వద్ద నుంచి 15 కుంటల రిజిస్ట్రేషన్ కోసం 10 వేలు లంచం తీసుకుంటుండగా తహసీల్దార్ వంకాయలపాటి సురేష్ కుమార్, ఆర్ఐ మాలోతు భాస్కర్ నాయక్, ధరణి ఆపరేటర్ బానోతు శివాజీ రాథోడ్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఏసీబీ ఏసీబీ వై రమేష్ ప్రభుత్వ పరమైన ఎటువంటి పనైనా ఎవరని ఆశ్రయించకుండా ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకుండా నిర్భయంగా ఉపయోగించుకోవచ్చని ఈ విషయంలో ఏ ఒక్కరూ భయపడనవసరం లేదని ప్రతి ఒక్కరూ పని మీ హక్కుగా భావించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కమిషనర్




**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛత, బహిరంగ ప్రదేశాలలో చెత్త కాల్చవద్దు అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అన్ని వీధులలో సాగింది. బ్యానర్ చేత పట్టుకొని వీధులలో ఎవరు చెత్త కాల్చవద్దు అంటూ భారీ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో ఎవరు చెత్త వెయ్యద్దని కోరారు అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో చెత్త కాల్చవద్దని దీనివల్ల, పర్యావరణం దెబ్బతింటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకట గోపాల్ తో పాటు కాంగ్రెస్,, బిఆర్ఎస్ నేతలు సాయి పేట శ్రీనివాస్, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అమరం హేమంత్ రెడ్డి, అమరం హేమ్ జయపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ బేరి ఈశ్వర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు సిహెచ్ గణేష్, సురేందర్ తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఆటో దొంగ అరెస్టు : 3 ఆటోల స్వాధీనం



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ జిల్లా దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో దొంగతనానికి పాల్పడిన నేరస్తుడి ని మేడ్చల్ పోలీసులు అరెస్టు చేశారు. కే శ్రీరాములు అనే 30 సంవత్సరాల వ్యక్తి దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో ఎత్తుకెళ్లాడు. అయితే మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద పోలీసుల తనిఖీల్లో భాగంగా కే. శ్రీరాములు ఆటోతో సహా పట్టుబడ్డాడు. ఇంతటిని విచారించగా సైబరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో నాలుగు కేసులు నమోదయి ఉన్నట్లు మేడ్చల్ ఏసిపి శంకర్ రెడ్డి తెలిపారు. నిందితుడు శ్రీరాములు కూలి పని చేసేవాడిని అతని స్నేహితుల ప్రోద్భలంతో ఆటోలను దొంగతనం చేస్తూ నేరస్తుడిగా మారారని ఎసిపి శంకర్ రెడ్డి తెలిపారు.

ఇందులో భాగంగా దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిలిపి ఉన్న ఆటోను ఎత్తుకెళ్లాడని, ఇదే మాదిరిగా సైబర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు ఆటోలను ఎత్తుకెళ్లి విక్రయించి ఆ మొత్తాన్ని తన విలాసమైన అవసరాలకు ఖర్చు చేసేవాడని ఏసీబీ తెలిపారు. ఈ నేరస్థుడు మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్నాడన్న సమాచారం తో పోలీసులు దాడి చేసి ఆటో దొంగలు పట్టుకున్నట్లు ఏ సి బి పేర్కొన్నారు. నిందితుడు శ్రీరామను విచారించగా టీఎస్ 07 యూఏ 8 0 0 6, టీఎస్ 16 యు సి 7130, టీఎస్ 15 యు డి 0963 నెంబర్ గల ఆటోలను స్వాధీనం చేసుకుందామని ఏసీబీ శంకర్ రెడ్డి తెలిపారు.

# పూడూరులో ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి పూడూరు గ్రామంలోని ముదిరాజ్ సంఘం వద్ద తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువజన కమిటీ అధ్యక్షులు మార్కంటి నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నైజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడుతూ అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదేశాలతో కేంద్ర బలగాలు 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణను భారత యూనియన్ లో విలీనం చేసుకున్నాయని తెలిపారు.దేశానికి స్వతంత్రం వచ్చిన సంవత్సరం తర్వాత తెలంగాణకు నైజాం నుండి విముక్తి లభించిందని పేర్కొన్నారు.నైజాం ప్రభువు,దొరలు, పెత్తందారులు,భూస్వాములపై సాయుధ రైతాంగ పోరాటయోధులు వీరోచితంగా పోరాడారన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ అధ్యక్షులు మార్కంటి నాగరాజు,ఉపాధ్యక్షులు జీ.పరమేష్,నీరుడి శ్రీరామ్,ప్రసాద్,కొండ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు తుపాకుల కృష్ణ,కోలా వెంకటేష్,మల్లెల కృష్ణ,శేఖర్ రెడ్డి,హన్మంత్ రెడ్డి,తులసి శ్రీనివాస్,గ్రామస్తులు నక్క మల్లికార్జున్,అనంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ద

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**నాచారం(ప్రశ్న న్యూస్)** దేశప్రధాని నరేంద్రమోడీ 75 వ జన్మదిన వేడుకలు మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశ ప్రతిష్టని ప్రపంచంలోనే అగ్రస్తానానికి తీసుకువెళ్లిన జన నేత నరేంద్ర మోడీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, రాజి రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, అన్వర్, గంధమల్ల గోపి, వేణుగోపాల్, క్రాంతికుమార్, చారీ,సురేష్, సుభాష్, మంజులవాణి, అరుణ, కళావతి లావణ్య, పార్వతి, కాలనీ వాసులు మీసాల యాదగిరి, యాదగిరి, వేముల యాదయ్య, వేముల ముత్యాలు, కోటి,సాబెర్ భాయ్, కనకయ్య, గణేష్ సింగ్ సురేష్, మరియమ్మ, నర్సమ్మ, విజయలక్ష్మి,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంటోన్మెంట్లో విమోచన వేడుకలు, వినతిపత్రాల లోల్లీ

- కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ - వినతిపత్రాల సెగ,నినాదాలు చేసి వెను తిరిగిన భారసా నేతలు
- కంటోన్మెంట్ బోర్డు విలీనం, ఎన్నికలా తెల్చాలనీ మంత్రిని కోరిన శ్రీ గణేష్
- బోర్డు అభివృద్ధికి సహకరించాలి,భూ బదలాయింపు ద్వారా పేదలకు న్యాయం జరగాలి
- హైదరాబాద్ విముక్తి కోసం ఉక్కు మనిషి నిర్ణయం,77 ఏళ్ల సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత రక్షణ మంత్రి దే





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రక్షణ మంత్రిత్వ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్.అధికారులు ఏర్పాట్లు చేసిన కార్యక్రమాలు,భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంత ప్రజలను నిజం నవాబు చిత్రహింసలకు గురిచేసిన విధానాన్ని ప్రదర్శించారు కళాకారులు, అలాగే సంస్కృతి కారిక్రమాలను కేంద్ర మంత్రులు వేదిక నుంచి తిలకించారు.కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన రోజని గుర్తు చేశారు.అలాగే సెప్టెంబర్ 17న దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన్నని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు అనేక రకాల కార్యక్రమాలు చేస్తున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మోడీ నాయకత్వంలో గుజరాత్ గొప్పగా అభివృద్ధి చెందింది వారి నాయకత్వంలో ప్రపంచ చిత్రపటం మీద భారత జాతి గౌరవం, ఔన్నత్యం గొప్పగా పెరిగింది. పేద దేశంగా ముద్రపడ్డ భారత్.మోడీ నాయకత్వంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ దేశాల జాబితాలో నిలుచుంది అన్నారు.రాబోయే కాలంలో మోడీ మరింత ఆరోగ్యంగా ఉండి,దేశాన్ని మరింత వేగంగా అభివృద్ధి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు మంత్రి రాజ్ నాథ్ సింగ్.హైదరాబాద్ లిబరేషన్ డే కార్యక్రమంను కేంద్రప్రభుత్వం సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించింది. కేంద్ర మంత్రి రాజనాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కేంద్రమంత్రులు గజేందర్ సింగ్ షెఖావత్, కిషన్ రెడ్డి,సహాయ మంత్రి బండి సంజయ్,మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. కంటోన్మెంట్ పార్కులో దివంగత నేత వాజ్ పాయ్ విగ్రహా ఆవిష్కరణ....సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన దివంగత నేత మాజీ ప్రధానమంత్రి వాజ్ పాయ్ విగ్రహా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయక హెూం శాఖ మంత్రి బండి సంజయ్,కేంద్ర పర్యాటక,బోగ్గు ఘనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, గజేంద్ర సింగ్,షెఖావత్, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచంద్రరావు, కంటోన్మెంట్ డిప్యూటీ సీఈఓ పల్లవి విజయవంశీ, హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్, వాటర్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్,బోర్డునామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్,హైదరాబాద్ మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు భానుక మల్లికార్జున్, బి.ఎన్.శ్రీనివాస్,మోండా మాజీ కార్పొరేటర్ వసంత యాదవ్ తదితరులు పాల్గొన్నారు. బోర్డునీ జిహెచ్ఎంసిలో విలీనమా,ఎన్నికలా తేల్చండి ఎమ్మెల్యే శ్రీగణేష్..కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం,పరిపాలన సౌలభ్యం కోసం కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని,ఒకవేళ విలీనం ఆలస్యం అయితే కనీసం ఎన్నికలన్నా నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కోరారు. కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో పరిపాలన మూలన పడిందని, ప్రజల సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం హైదరాబాద్ విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సమస్యలతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గంలో నివసిస్తున్న పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చాలని,పేద ప్రజలు నివసిస్తున్న భూములను బదలాయింపు చేసి ఆ భూములను ఫ్రీ హెూల్డ్ చేయాలని,అలాగే కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డు కు చెల్లించాల్సిన సర్వీస్ చార్జీలు సుమారు 1152 కోట్ల రూపాయలు ఆర్మీ చార్జీలను వెంటనే విడుదల చేయాలని తద్వారా నిధుల లేమితో ఇబ్బందులు పడుతున్న కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధి జరుగుతుందని,అలాగే ఈ మధ్యనే కేంద్ర మంత్రిత్వ శాఖ నుంచి పదికోట్ల గ్రాంట్ అందజేసిన బోర్డు పరిస్థితి దయనీయంగా తయారైందని మంత్రితో చర్చించారు స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్.

### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు..

కంటోన్మెంట్ లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వరరెడ్డి ఆరోపించారు. గతంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు ఉపాధ్యక్షుడు ఉన్న సమయంలో సుమారు నాలుగు లక్షల మందికి ప్రాతినిధ్యం వహించిన తమలాంటి నాయకులకు సైతం ఒక్క వినతి పత్రం అందిస్తామని చెప్పినా తమను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కలవనివ్వకపోవడం అంతర్యం ఏమిటి ?ఇది కేవలం అవమానకరమన్నారు బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల పహేశ్వర్ రెడ్డి.కంటోన్మెంట్ బోర్డుకు గత పది సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించకుండా కేంద్రం నియంతల వ్యవహరిస్తుందని, ఇది మంచి పద్ధతి కాదన్నారు.

గతంలో కంటోన్మెంట్ లో ఇలాంటి కార్యక్రమాలు జరిగిన సందర్భంలో బోర్డు మాజీ సభ్యులకు ఆహ్వానం అందించేవారని,ఈసారి తమను ఆహ్వానించకుండా అవమానపరిచారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించాలని, అలాగే కేంద్రం నుంచి రావాల్సిన సుమారు 1000 కోట్ల సర్వీస్ ఛార్జీలు వచ్చేలా చూడాలని వాజ్ పేయి విగ్రహానికి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమానికి తమను ఎందుకు ఆహ్వానించక పోవడం పై బోర్డు సిఇవో మధుకర్ నాయక్ తో పాటు ఇంజనీరింగ్ అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో బోర్డ్ మాజీ సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్,అనితా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ప్రజాపాలన దినోత్సవం

అశ్వారావుపేట, : దమ్మపేట మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయుల త్యాగ ఫలితమే స్వేచ్ఛా వాయువు అని గుర్తు చేశారు. ఈ వేడుకల్లో ఏపీవో మధు, పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, డిటి కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటం గొప్పది: ఎమ్మెల్యే

పినపాక, : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం మణుగూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేశారు.

సాయుధ పోరాటంలో పాల్గొన్న వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, సాయుధ పోరాట స్ఫూర్తితోనే ప్రజా పాలన తెచ్చుకున్నామని, సామాజిక న్యాయం, ప్రజల ఆకాంక్షలే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## అభివృద్ధి పథంలో భద్రాద్రి జిల్లా: మంత్రి

కొత్తగూడెం,: కాంగ్రెస్ ప్రజా పాలనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పాల్వంచ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాలో సీతారామ ప్రాజెక్టుతో పాటు మిగతా చిన్న తరహా ప్రాజెక్టులను సైతం ప్రభుత్వం పూర్తి చేస్తుందని, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో అగ్రభాగంలో ఉన్నామని తెలిపారు.

## కులగణనతో బీసీ రిజర్వేషన్లు పెంపు: తుమ్మల

భద్రాచలం, : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కలెక్టరేట్‌లో బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా జనాభా ఆధారంగా ప్రతిఫలం ఉండాలనే విధానంతో రాష్ట్రంలో కులగణన చేస్తున్నామని, దీని ఆధారంగా బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## శ్రీరామగిరిలో ప్రజాపాలన దినోత్సవం
### జాతీయ జెండా ఆవిష్కరణ

మహబూబాబాద్,: నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరి గ్రామపంచాయతీలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త, కాంగ్రెస్ నాయకులు మాదరి ప్రశాంత్ మాట్లాడుతూ, ప్రజలకు అందించే సేవలలో పారదర్శకత, బాధ్యతా భావం ఉండాలని పిలుపునిచ్చారు. పంచాయతీ సెక్రటరీ సుంకరి మధు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.

## పెరుమాండ్ల సంకీసలో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహణ

డోర్నకల్, : డోర్నకల్ మండలం పెరుమాండ్ల సంకీస గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ కార్యదర్శి కళ్యాణ్ జెండాని ఆవిష్కరించారు. అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్స్, యువత పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం ప్రగతి నగర్‌లో ఘనంగా జరుపుకున్నారు

స్టేషన్‌ఘన్‌పూర్, : కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా జరిగింది. ఇంచార్జ్ మందపాటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ జండాకు నివాళులర్పించారు.

పార్టీ నాయకులు జాతీయ జండాను ఎగురవేసి, స్వాతంత్ర్య పోరాటాలను గుర్తుచేశారు. భాజపా అధ్యక్షులు నరేంద్ర చౌదరి, జిల్లా నాయకులు డా. ఎం ఆర్ ఎస్ రాజు, శ్రీధర్ రెడ్డిలు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలో చర్యలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నర్సంపేట,: తేదీ: 17-09-2025 న, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు దుగ్గొండి మరియు చెన్నారావుపేట మండలాల్లో పలు గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వివిధ గ్రామాలలో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. తొగ్గరాయి, మందపల్లి, మధిర, అడవిరంగాపురం, లింగాపురం, ఉప్పరపల్లి, కోనాపురం, అక్కలచేడ, లింగగిరి, అమీనాబాద్ గ్రామాలలో రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. ఈ అభివృద్ధి పనుల వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎమ్మెల్యే సంజీవరెడ్డి జెండా ఆవిష్కరణ

నారాయణఖేడ్,: నారాయణఖేడ్ పట్టణంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ ఛైర్మన్ దారం శంకర్, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది.

## కలెక్టర్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి

సంగారెడ్డి, : సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం విశ్వకర్మ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొని, విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి, కలెక్టర్ ప్రావిణ్య, పలువురు అధికారులు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. విశ్వకర్మ ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన సేవలను కొనియాడారు.

## 'ఎల్లంపల్లి' 38 గేట్ల ఎత్తివేత

మంచిర్యాల, : ఎగువ ప్రాంతాలు, శ్రీరాంసాగర్, కడెం ప్రాజెక్టుల నుంచి భారీగా వరద నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి చేరుతోంది. రాత్రి వరకు ప్రాజెక్టులో 18.900 టీఎంసీల నీటినిల్వలు నమోదయ్యాయి. ఎస్సారెస్పీ నుంచి 2.35 లక్షల క్యూసెక్కులు, ఎగువ ప్రాంతాల నుంచి 1.86 లక్షల క్యూసెక్కులు, కడెం నుంచి 15 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తోంది. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ పథకానికి 300 క్యూసెక్కులు, ఎన్టీపీసీకి 121 క్యూసెక్కులు నీటిని తరలిస్తున్నారు.

## ప్రధాని మోదీ జన్మదినం
### వేమనపల్లిలో రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ




బెల్లంపల్లి, : మోదీ జన్మదినం సందర్భంగా వేమనపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎనుముల వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు ముల్కల సత్యనారాయణ, నౌనూరి రమేష్ గౌడ్, బిజెవైఎం అధ్యక్షులు కంపెల అజయ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మడే శ్రీకాంత్, బిజెపి మండల నాయకులు కొప్పుల మధునయ్య, సీపెల్లి కిషోర్, కోయిల స్వామి, ఒడిలా మొగిలి, కుర్మ లస్మయ్య, మడే సమ్మయ్య, కుబిడే అంజి, చారి, చెన్నవేన రమేష్, కొటారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఎస్ఐ కోటేశ్వర్‌ను సత్కరించిన బీజేపీ నాయకులు

చెన్నూరు,: వేమనపల్లి మండలంలోని నీల్వాయి పోలీస్ స్టేషన్ కు నూతనంగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కోటేశ్వర్ గారిని భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏటా మధుకర్ గారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రస్తుత పరిస్థితులపై చర్చించడం జరిగింది.

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

ఆసిఫాబాద్,: తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం వారు ఈనెల 19, 20, 21 తేదీలలో హైదరాబాదులో నిర్వహించనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్‌ను బుధవారం రెబ్బెన మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు షేక్ సమీర్, జిల్లా ఉపాధ్యక్షులు వావిలాల రాజు, ఆసిఫాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి కుందారపు వివేక్, కోశాధికారి షేక్ హమీద్, రెబ్బెన మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## రెబ్బెనలో జాతీయ జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ శ్రేణులు

సిర్పూర్, : రెబ్బెన మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గం దేవాజీ, మాజీ జడ్పీటీసీ సభ్యులు వేముర్ల సంతోష్, సీనియర్ నాయకులు, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మోడెం సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పెసరి మదనయ్య, మోడెం చిరంజీవి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మడ్డి శ్రీనివాస్ గౌడ్, గొడిసెల వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరణ



జగిత్యాల, : తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, అనిల్ కుమార్, రామ్ నరసింహారెడ్డి, సుధాకర్, కరుణాకర్, ఆర్.ఐలు కిరణ్ కుమార్, సైదులు, వేణు, ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

కోరుట్ల, : జగిత్యాల కలెక్టరేట్ లో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ ముఖ్యతిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అధికార అనధికారులకు ప్రజా పాలనా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

## జిల్లెల్ల గ్రామంలో ప్రజా పాలన దినోత్సవం

సిరిసిల్ల,: తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా, గ్రామ పంచాయతీపై స్పెషల్ ఆఫీసర్ సంజీవ్ సార్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజు సార్, కారోబార్ బండి కిషన్, ఆశా వర్కర్లు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాట ఫలితమే తెలంగాణ విమోచనమని, ప్రభుత్వ ఆదేశాలతో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని నాయకులు పేర్కొన్నారు.

### బోయిన్ పల్లి మార్కెట్లో

## విమోచన వేడుకలు: చైర్మన్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు మాట్లాడుతూ భారత దేశానికి 1947 లో స్వతంత్ర వస్తే,నిజాం ఆధీనంలో ఉన్న హైదరాబాద్ సంస్థానానికి మాత్రం స్వతంత్ర రాలేదని అప్పటి పాలకులు ప్రజలను ఊచకోత కోసిన సంఘటనలు ఇప్పటికీ భాగ్యనగర ప్రజలు మరవలేదన్నారు రాగిరి.ఈనేపథ్యంలో హైదరాబాద్ మహానగరంలో ప్రతి ఏటా సెప్టెంబర్ 17 న తెలంగాణా విమోచన దినోత్సవం జరుపుకుంటారు.ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే!కానీ ఇప్పటికైనా భాజపా నేతలు కళ్లు తెరిచి సికింద్రాబాద్ కంటోన్మెంట్ వైపు చూడాలని కోరారు.ఎందుకంటేగత ఏడున్నర దశాబ్దాలపాటు బోర్డు ప్రజలు రెండవ తరగతి ప్రజలుగా జీవించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది.కారణం ఆర్మీ ఆధీనంలో ఉన్న పరిపాలన, ఢీల్లి నుంచి కంటోన్మెంట్ గల్లీ నిర్ణయాలు తీసుకోవడంతో అభివృద్ధికి ఆమడ దూరంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఉన్నట్లు బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు పేర్కొన్నారు.ఇప్పటికైనా రక్షణ మంత్రిత్వ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ స్పందించి ప్రజలు మెచ్చే నిర్ణయాలు తీసుకోవాలని ఆనంద్ బాబు కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ ఉన్నత శ్రేణి గ్రేడ్ వన్ అధికారి ఎం వేంకన్న, గ్రేడ్ టూ సత్యనారాయణ, గ్రేడ్ త్రీ మహ్మద్ ఖాజా,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేవేందర్,కమిటీ సభ్యులు ఆకాష్ రెడ్డి, రాము,గౌతం జైన్,అస్లం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో రక్తదాన శిబిరం



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు వేడుకలు పురస్కరించుకొని నేటి నుంచి అక్టోబర్ రెండు గాంధీ జయంతి వరకు 15 రోజులు పాటు అనేక సేవా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహింపబడుతున్నాయి ఈ నేపథ్యంలో నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సేవోత్సవాలు పురస్కరించుకొని శ్రీ కాళహస్తిలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలాఆనంద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరంలో వేలాదిమంది యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు,బిజెపి రాష్ట్రఉపాధ్యక్షులు కోల ఆనంద్ రక్తదానం చేశారు.తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మరియు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల ఆనంద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సేవాస్తవాల్లో భాగంగా నేటి నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు 15 రోజులు పాటు వివిధ రకాల సేవా కార్యక్రమాలు దేశవంతటా నిర్వహించబడతాయన్నారు.

### పిఎసిఎస్ అధ్యక్షులు సన్మానించిన

## టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** నియోజకవర్గం లోని పిఎసిఎస్ ఏర్పేడు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన మహేష్ రెడ్డి బత్తిరెడ్డి లకు టిడిపి శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ సన్మానం బుధవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కష్టపడిన వారికి సరైన సమయంలో తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కుటుంబాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో పదవులు లభిస్తాయని ఎవరు అధైర్య పడవద్దు అని ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీ కష్టపడిన వాడిని గుర్తించి పార్టీలకు అతీతంగా పదవులు తీసుకున్న వారు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్‌లో ఘనంగా

## శ్రీ విరాట్ విశ్వకర్మ మహోత్సవం



**రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్)** రాజేంద్రనగర్ మండలం కాటేదాన్, శాంతినగర్ లోని శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయంలో జరిగిన విరాట్ విశ్వకర్మ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయంలో జరిగిన విరాట్ విశ్వకర్మ మహోత్సవంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ విశ్వకర్మ మహోత్సవాలు సమాజంలో కళలు, చేతివృత్తుల ప్రాముఖ్యతను చాటి చెబుతాయని అన్నారు. సమాజ నిర్మాణంలో విశ్వకర్మ కులస్తుల పాత్ర ఎంతో గొప్పదని, వారి కృషి, నైపుణ్యం లేనిదే అభివృద్ధి అసాధ్యమని ప్రకాష్ గౌడ్ కొనియాడారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### బోయిన్ పల్లి డివిజన్లో

## విమోచన వేడుకలు:తిరుపతి



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో వాడ వాడలా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.నిన్న బదవారం 17 సెప్టెంబర్ తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ భాజపా అధ్యక్షుడు సంతోష్ గౌడ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారా.బిజెపి సీనియర్ నేత ఏనుగుల తిరుపతి మాట్లాడుతూ రజాకార్ల దుర్మార్గపు చర్యలపై నిజాం నిరంకుశ పాలనను నిరసిస్తూ ఆనాడు అలుపెరుగని పోరాటం చేసి తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రాణ త్యాగం చేసిన నారాయణ రావు పవర్ రవి నారాయణ రెడ్డి సురవరం ప్రతాపరెడ్డి దొడ్డి కొమురయ్య చాకలి ఐలమ్మ లాంటి తెలంగాణ తొలి అమరుల త్యాగాన్ని స్మరించుకుంటూ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి పేర్కొన్నారు.భాజపా సీనియర్ నాయకులు రాజముత్తుల రాజు గౌడ్,డివిజన్ అధ్యక్షుడు రాజ ముత్తుల సంతోష్ గౌడ్,సాయి,రమేష్,శేఖర్,సాయి హర్జీత్ సింగ్,సందీప్ సింగ్ లక్ష్మణ్ చారి,రాజ్ కుమార్ చింటు,షబీర్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

### మోడీ జన్మదిన వేడుకలు...

నిన్న బుధవారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో భారత ప్రధాని జన హృదయ నేత నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా రాష్ట్ర నాయకులు కుకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ లో విశ్వ కర్మ జయంతి సందర్భంగా పరమ శివునికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 100 సంవత్సరాలు జీవించి మరో 25 సంవత్సరాలు మోదీ ప్రధాన మంత్రిగా కొనసాగాలని,అలాగే ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రపంచంలోనే భారత దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టాలని కోరుకుంటు పరమ శివుడుకి అభిషేకం పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి రమేష్ సాయి విశ్వ కర్మ సంఘం నాయకులు రమేష్ రామలింగ చారి హరి బాబు ఉమాపతి నవీన్ చారి విశ్వ కర్మ సంఘం పెద్దలు నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యంగులకు వీల్ చైర్లు పంపిణీ:ఈటెల



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ బోయిన్ పల్లిలో ప్రధాని మోదీ జన్మదిన సందర్భంగా వృద్ధులకు, దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.మెంటల్లీ డిసేబుల్ పిల్లలకు సౌకర్యాలు మరింత మెరుగుపడాలన్నారు. ఈ సమస్యలు ఎందుకు వస్తున్నాయో నిపుణులు గుర్తించాలి, మానసిక దివ్యంగులు ఉన్న కుటుంబాలు చాలా బాధల్లో కన్పిస్తుంటారు.అలాంటి వారికి నేను ఎల్లవేళలా అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.అలాగే వారి సమస్యలు తీర్చడానికి అన్నివిధాలుగా నేను కృషి చేస్తా.దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా బ్రతకడానికి కేంద్రం ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు.జీనోం యుగంలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం వైద్య నిపుణులు కనుగొనబడాలి.మెంటల్లి డిజేబుల్డ్ కాకుండాచూసుకోవాలి.ఎర్లీ డిటెక్షన్ వల్ల సమస్యను పరిస్కరించవచ్చు.మోడీ ప్రధానమంత్రిగా 12వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన విషయం అందరికి తెలిసిందే!ఆయన 75 సంవత్సరాల వయసులో కూడా అహర్నిశలు కష్టపడి నిరంతరం పనిచేస్తున్నారు. 25 ఏళ్ల యువకుని వలె ఆయన ఆలోచిస్తారు. జ్వరం వచ్చింది,మోకాళ్ళ నొప్పులు వచ్చాయి అని ఒక్క రోజు కూడా పడుకోకుండా 365 రోజులు పనిచేస్తున్నగొప్ప నాయకుడు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.ఆయన హయాంలో జన్ ధన్ అకౌంట్స్ ఓపెన్ చేశారు.చిరువ్యాపారులు నుంచి మొదలు కొని పెద్ద బిజినెస్ మేన్ దాకా డిజిటల్ పే మెంట్ జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.బిక్షాటన చేసేవారు కూడా స్కానర్ కోడ్స్ పెట్టుకుంటున్నారు.మోదీకి జన్మదిన పురస్కరించుకొని జరుగుతున్న ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానిమల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ తెలిపారు.ఇలాగే అనేకమంది ముందుకు వచ్చి సేవను అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేజర్ రాజ్ కుమార్, డిజీఎం సంజయ్ సింగ్,కొల్లి నాగేశ్వరరావు, కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్. మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికా,శేఖర్ యాదవ్, మాణిక్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పిట్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కుటుంబ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్, కలెక్టర్ సత్య ప్రసాద్

– మాతా శిశు ఆసుపత్రిలో మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమం



**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** జగిత్యాల పట్టణంలో మాతా శిశు ఆసుపత్రిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రత్యేకంగా చేపట్టిన స్వస్థ నారి ససక్త పరివార్ అభియాన్ (హెల్తీ ఉమెన్ ఎంపవర్ ఫ్యామిలీ కాంపెయిన్) కార్యక్రమంలో పాల్గొనని,పోషణ మాసం పోస్టర్ ఆవిష్కరణ చేసి, ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని ప్రతిజ్ఞ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా వైద్యాధికారి డా ప్రమోద్, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి డా నరేష్, డిప్యూటీ వైద్యాధికారి డా శ్రీనివాస్, డా.ఆకుల శ్రీనివాస్, సూపరిండెంట్ కృష్ణ మూర్తి, అర్ ఎం ఓ సుమన్, గీతిక, ఏ ఓ శ్రీనివాస్, టీ ఎం సి రజిత, వైద్యులు, వైద్య సిబ్బంది, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన

## రూరల్ తహసీల్దార్ వరందన్

– డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్, గిర్ధవర్ భూమయ్య, షంషోద్దీన్



**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** ప్రజా పాలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల రూరల్ మండలం తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమములో తహసీల్దార్ వరందన్ , డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్, గిర్ధవర్ భూమయ్య, షంషోద్దీన్, సీనియర్ సహాయకులు గంగారాం, జూనియర్ సహాయకులు నిరంజన్, జయ, రాజేందర్, జి పి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

### వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకల్లో

## ముద్దం మల్లికార్జున్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో వీరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ తనయుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ శివాలయంలో అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే వీర బ్రహ్మంగారి దేవాలయంలో స్వామి జయంతి సందర్భంగా పూజలు ఘనంగా నిర్వహించిన మల్లికార్జున్ యాదవ్.సంఘం పెద్దలతో భేటీ అయ్యి పలు విషయాలు పై చర్చించారు.అలాగే ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ప్రజలకు వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులతో పాటు పలువురు పాల్గొన్నారు.

### వీరాట్ విశ్వకర్మ జెండాను

## ఎగురవేసిన ముద్దం నర్సింహా



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో విశ్వకర్మ జెండాను ఆవిష్కరించిన స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్.శ్రీ వీరాట్ విశ్వకర్మ సంఘం ఓల్డ్ బోయిన్ పల్లి సంఘం ఆధ్వర్యంలో నిన్న ఉదయం నుంచి వేదపండితులతో లోక కళ్యాణం కోసం యజ్ఞాన్ని వేద పండితుల మంత్రిలతో కార్యక్రమాన్ని పూర్తి చేశారు.విశ్వకర్మ యజ్ఞం జరిగిన తర్వాత విశ్వకర్మ జెండాను ఎగరవేసిన ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న విశ్వకర్మ కుటుంబాలు అత్యధికంగా ఉన్నారు.పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారసులు పంచ కులవృత్తులు కల్గిన వారు విశ్వకర్మీయులు.సనాతన ధర్మం ప్రకారం ఈఐదు కుటుంబాల కుల వృత్తులు కారణంగా వ్యవస్థ ముందుకు పోయేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రస్తుతం సభ్యసమాజంలో కులవృత్తులు కనుమరుగు అవుతున్నాయి,ఈ నేపథ్యంలో గత మాజీ సిఎం కేసిఆర్ కుల వృత్తులకు పెద్ద పీఠం వేసిన విషయాన్ని ముద్దం నర్సింహా యాదవ్ గుర్తు చేశారు.ఇప్పటికి భారసా పార్టీ ఆ మాటకు కట్టుబడి ఉన్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య,సయ్యద్ ఎజాజ్ భాయ్,విశ్వకర్మ సంఘం సభ్యులు నాగారం శివకుమార్ పిడిచిట్టి పండరి,చింతామణి నరేందర్,కోదండ రామాచారి కడియాల వెంకటరాజా చారి కూచా నరసింహచారి గురుగోజు సుబ్రమణ్య చారి వాణి,బోనాల నాగచారి తదితరులు పాల్గొన్నారు.

## యువతరం స్వాతంత్ర్య స్ఫూర్తిని అలవర్చుకోవాలి

– బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలోని సెస్ సేవా సదన్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నిరంకుశ నిజాం పాలన నుండి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛా వాయువులు అందించిన ఈ విమోచన దినోత్సవం ప్రతి ఒక్కరికీ గర్వకారణం.నేడు మనకు స్ఫూర్తినిచ్చేది,త్యాగాలను గుర్తు చేసేది.యువతరం స్వాతంత్ర్య స్ఫూర్తిని ఆలవోకగా గ్రహించి సమాజ అభ్యున్నతికి కృషి చేయాలి. దేశం, రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని" పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెస్ ఏ.ఈ.ప్రశాంత్,తదితర సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయ డయాగ్నొస్టిక్ సెంటర్‌లో బాగోతం

## నిబంధనలకు విరుద్ధంగా డాక్టర్ల చెక్ టెస్టులు

- దయాగ్నొస్టిక్ సెంటర్ ముసుగులో డాక్టర్ల మాయాజాలం
- కార్పొరేట్ ఆసుపత్రిని తలపిస్తున్న వైనం
- ఇస్తారాజ్యంగా ధరలు పెట్టి రోగులను దోచుకోవడమే
- ధరలపై, టెస్టులపై జిల్లా మెడికల్ అధికారుల నియంత్రణ కరువు
- డి ఎం హెచ్ ఓ లకు, ప్రైవేటు డాక్టర్లకు ప్రతినెలా వాటాలు.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నగరంలో విజయ దయాగ్నిక్ సెంటర్ లీలలు ఎవరికి అంత చిక్కడం లేదు. కార్పొరేట్ ఆసుపత్రికి తలపిస్తూ పరీక్షలకు వచ్చే రోగులను ఇక్కడ డాక్టర్ల పేరుతో మాయజాలం చేస్తున్నారు. నగరంలో ఏ డయాగ్నస్టిక్స్ సెంటర్లో లేని విధంగా ఇస్తారాజ్యంగ ధరలు పెట్టి రోగులను దోచుకోవడమే. దీనిపై జిల్లా వైద్యశాఖ అధికారుల బాధ్యతారాహిత్యము లేక వీళ్ళు ఇచ్చే లంచాలకు తలవంచో మాత్రం వీళ్లను నియంత్రించడం లేదు. ఇక విజయ డయాగ్నస్టిక్ లో ధరలు చూస్తేనే గుండెల్లో మన వలసిందే అన్నిటికంటే అత్యంత ధరలు పెట్టి దోచుకుంటున్నారన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి దీనిపై ఇప్పటివరకు ప్రభుత్వం కూడా స్పందించకపోవడం విడ్డూరంగా మారింది. కేవలం డయాగ్నిక్ సెంటర్ అంటేనే పరీక్షల నిమిత్తం ఏర్పాటు చేసిన కేంద్రం. కానీ నగరంలోని అనేక విజయ డయాగ్నిక్ సెంటర్లలో డాక్టర్ల పేరుతో అమాయక ప్రజల ఆరోగ్యాన్ని ఆసరా చేసుకుని అందిన కాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై పర్యవేక్షించాల్సిన వైద్యశాఖ అధికారులు ముడుపుల మత్తులో జరుగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దిల్ సుఖ్ నగర్ లోని విజయ డయాగ్నిక్ సెంటర్ ఇందుకు ఉదాహరణ ఇక్కడ డి ఎం అండ్ హెచ్ ఓ పర్యవేక్షణ ఉండదు. పరీక్ష పేరుతో వందల వేలు అమాయక ప్రజల నుంచి దోచుకుంటారు. అంతేకాకుండా డాక్టర్లను కూడా నియమించి వారి సూచించిన పరీక్షలను వేలకు వేలు దొరుకుతూ చేస్తుంటారు. వారికి అసలు అర్హత ఉందా కూడా పట్టించుకునే పాపన్న పోరు వైద్యశాఖ అధికారులు. కనీసం సరైన పరీక్షలు చేస్తారంటే అది కూడా జరగడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఓ కార్పొరేట్ వ్యవస్థ కావడంతో దీనిపై ఎవరు దృష్టి సారించడం లేదు. ఎందుకంటే ప్రతి నెల ఎవరికి కావలసిన వాటాలు వారికి అందించడంతో అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడరు. అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదు వాళ్ళు కావలసింది అందడంతో అంత గప్చి అన్నట్టు వ్యవహారం సాగుతోంది అనే విమర్శలు ఉన్నాయి. విజయ డయాగ్నస్టిక్ సెంటర్ లపై ఒకసారి ప్రభుత్వం, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ దృష్టి సారించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# ఫ్యూచర్ డిమాండ్లు ఇవేనా.?

## – అసలు వ్యూహం ఏంటి.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సొంత కార్యక్రమాలతో పార్టీ కంటే ముందుండేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎక్కువగా తన సోదరుడు కేటీఆర్ ను కార్యక్రమాల్లో బీట్ చేయడానికి నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. అందుకే కవిత నిర్ణయాలు బీఆర్ఎస్ పార్టీని కొంత ఇరుకునపడేస్తున్నాయి. అయితే కల్వకుంట్ల కవిత మాత్రం ఏ చిన్న అవకాశం వచ్చినా వదిలిపెట్టడం లేదు. కారు పార్టీ కన్నా జాగృతిని ముందుంచే ప్రయత్నం చేస్తున్నారు. అయితే కవిత వెనక కొందరు కార్యకర్తలు ఉన్నప్పటికీ, ఆమెకు సపోర్టుగా కుటుంబ సభ్యులు కానీ, పార్టీ సభ్యులు కానీ లేరు. తాను ఒంటరిగానే కార్యక్రమాలను చేపడుతూ ముందుకు వెళుతుండటంపై ఇప్పుడు చర్చ జరుగుతుంది. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ పోటీ చేయాలని కవిత భావిస్తుంది. మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి కవితను కలవడంతో ఇప్పుడు చర్చనీయాంశమైంది.

### తెలంగాణ జాగృతి పేరుతోనే..

కవిత తాను బీఆర్ఎస్ లీడర్ నే అని చెప్పుకుంటున్నారు. తమ నేత కేసీఆర్ అంటున్నారు. కానీ కార్యక్రమాలు మాత్రం జాగృతి పేరుతో చేస్తున్నారు. కవిత ఈ సొంత రాజకీయం చేయడం పార్టీకి నష్టమా? లాభమా? అన్న చర్చ గులాబీ పార్టీ నేతల్లోనే వినిపిస్తుంది. రేపు భవిష్యత్ లో తెలంగాణ జాగృతి నేతలకు టిక్కెట్లు కావాలన్న డిమాండ్ కూడా కల్వకుంట్ల కవిత ఉంచబోతున్నట్లు సమాచారం. తన అనుచరులకు ఇన్ని సీట్లు ఇస్తేనే తాను పార్టీకి మద్దతుగా ఉంటానని, లేకపోతే వేరే కుంపటిపెట్టుకుంటానన్నహెచ్చరికలు కూడా చేసేఅవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకే కల్వకుంట్ల కవిత సొంతంగా ప్రజా ఉద్యమాలు చేపడుతున్నారన్న అనుమానం పార్టీ నేతల్లో వ్యక్తమవుతుంది

### వరస కార్యక్రమాలతో..

కల్వకుంట్ల కవిత బీసీ రిజర్వేషన్ల కోసం ఆ మధ్య రైల్ రోకుకు పిలుపునిచ్చారు. అయితే ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేయడంతో ఆ కార్యక్రమాన్నివాయిదా వేసుకన్నారు. కానీ వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయానికి సంబరాలు చేసి వాయిదా వేసుకున్నారు. భద్రాచలం రామాలయ భూముల గురించి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. హిళలకు డబ్బులు ఇస్తామన్న కాంగ్రెస్ హామీపై పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టారు. అందులో స్వయంగా పాల్గొన్నారు కూడా. ధర్నా చౌక్ దగ్గర ఎవరైనా ధర్నాలు చేస్తూంటే వెళ్లి మద్దతు పలుకుతున్నారు. కవితతో పోటీగా రాజకీయాలు చేయడంలో బీఆర్ఎస్ విఫలవుతోందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

### తాజా నిర్ణయం అదేనా.?

కవిత రాజకీయాలను ఎలా ఎదుర్కొనేందుకు అవసరమైన వ్యూహాలు మాత్రం లేవనే చెప్పాలి. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడినట్లుంటుందన్న పరిస్థితిలో కారు పార్టీ ఉంది. కవితను సస్పెండ్ చేయడంతో ఆమె మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశాలున్నాయి. కేసీఆర్ నుంచి సరైన నిర్ణయం కూడా లేకపోవడంతో ఎవరూ కిమ్మనడం లేదు. బీసీ రిజర్వేషన్లను ఆమోదించాలని ఈ దీక్షను సొంతంగానే చేపట్టారు. దీంతో బీఆర్ఎస్ కూడా ఆరోతేదీ కరీంనగర్ లో ఇదే అంశంపై ఆందోళన కార్కక్రమం చేపట్టాలని భావించింది. కానీ భారీ వర్షాలు కారణంగా అది వాయిదా వేసుకుంది. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కవిత తన జాగృతి తరుపున అభ్యర్థిని దించితే బీఆర్ఎస్ గెలుపు పై ప్రభావం చూపుతుందని అంచనాలు విపడుతున్నాయి. మొత్తం మీద కవిత కారు పార్టీలో నేతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు.

# జనంలోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసు

## – ముఖ్యమంత్రి నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజల్లోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ఆయన ప్రజల్లోకి వస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారని, చేనేత పరిశ్రమను అతలాకుతలం చేశారని ఆయన ఆరోపించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉందని కేటీఆర్ అభివర్ణించారు. పాలన అద్భుతంగా ఉందనుకుంటే వెంటనే ఉపఎన్నికలు పెట్టాలని, అప్పుడు ఎవరేమిటో తేలిపోతుందని సవాల్ విసిరారు. ఉద్యోగాల కోసం డబ్బులు అడిగారని అభ్యర్థులే చెబుతున్నారని అన్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి తమపైకి ఉసిగొల్పితే ఎలాగని ప్రశ్నించారు. మంత్రులకు తెలియకుండానే ముఖ్యమంత్రి కాళేశ్వరం కేసును సీబీఐకి ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. దీనిని బట్టి కాంగ్రెస్, బీజేపీ మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారని, అలాంటప్పుడు సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డికి వందల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కోర్టు తీర్పు వచ్చేదాకా అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాలేరని అన్నారు. అజారుద్దీన్ క్రికెట్‌లో బాగా కట్‌లు కొట్టేవారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆయనకే పెద్ద కట్ కొట్టిందని వ్యాఖ్యానించారు. ఆయన ఇప్పుడు త్రిశంకు స్వర్గంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించామని, ఆ సర్వేలన్నింటిలోనూ బీఆర్ఎస్ గెలుస్తుందని తేలిందని కేటీఆర్ వెల్లడించారు. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ తామే గెలుస్తామని వచ్చిందని ఆయన అన్నారు. ఆర్ఆర్ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోందని, ముఖ్యమంత్రి బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయటపెడతామని ఆయన తెలిపారు.

# పెగడపల్లి తహసీల్దార్ సస్పెండ్ : కలెక్టర్

## అధికారినిపై లైంగికంగా వేధింపులకు



**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లా పెగడపల్లి తహసిల్దార్ జిల్లా కేంద్రంలో రెండు పడక గదుల ఇళ్ల దరఖాస్తుల సర్వే సందర్భంగా వార్డు అధికారినిని లైంగికంగా వేధింపులకు గురి చేసిన కేసులో పెగడపల్లి తహసిల్దార్ రవీందర్ ను పోలీసులు అరెస్ట్ చేశారన్న విషయం తెలిసిందే. తహసిల్దార్ రవీందర్ వేధించడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారని, దర్యాప్తు అనంతరం అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారన్న విషయం తెలిసిందే.

తర్వాత రిమాండ్ కు పంపారు. పెగడపల్లి తహసీల్దార్‌ను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో రెండు పడక గదుల ఇళ్ల దరఖాస్తుల సర్వే సందర్భంగా వార్డు అధికారిని ని లైంగికంగా వేధించిన కేసులో జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# హైదరాబాద్‌లో కుండపోత...

## గంటల తరబడి ట్రాఫిక్‌లో తీవ్ర అవస్థలు

- రోడ్లపై నీరు చేరడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్
- మియాపూర్‌లో అత్యధికంగా 9.7 సెం.మీ. వర్షపాతం నమోదు
- బంగాళాఖాతంలో అల్పపీడనమే కారణమన్న వాతావరణ శాఖ
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు జీహెచ్‌ఎంసీ హెచ్చరిక



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భాగ్యనగరాన్ని బుధవారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది. అకస్మాత్తుగా కురిసిన కుండపోత వానతో నగరం అస్తవ్యస్తంగా మారింది. పలు ప్రధాన రహదారులు చెరువులను తలపించడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. గంటల తరబడి వాహనాలు ముందుకు కదలకపోవడంతో కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. నగరంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, గచ్చిబౌలి, మాదాపూర్, మియాపూర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కొండాపూర్ వంటి ఐటీ కారిడార్ ప్రాంతాలతో పాటు సరూర్ నగర్, కార్వాన్, చాంద్రాయణగుట్ట, సైదాబాద్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రోడ్లపై పెద్ద ఎత్తున నీరు నిలిచిపోవడంతో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. అనేక చోట్ల వాహనాలు నీటిలో చిక్కుకుపోయాయి. దీంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వాతావరణ శాఖ లెక్కల ప్రకారం, నగరంలో అత్యధికంగా మియాపూర్‌లో 9.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత లింగంపల్లిలో 8.2 సెం.మీ., హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లో 8.1 సెం.మీ., గచ్చిబౌలిలో 6.6 సెం.మీ., చందానగర్‌లో 6.4 సెం.మీ. వర్షపాతం కురిసినట్లు అధికారులు తెలిపారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతం నుంచి తెలంగాణ మీదుగా ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతోనే ఈ భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు వివరించారు. మరోవైపు, జీహెచ్‌ఎంసీ యంత్రాంగం అప్రమత్తమైంది. అత్యవసర సహాయక బృందాలు రంగంలోకి దిగి, రోడ్లపై నిలిచిన నీటిని తొలగించే పనులను చేపట్టాయి. ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని, మ్యాన్‌హోల్స్ వద్ద జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# కేరళను వణికిస్తున్న 'మెదడును తినే అమీబా'...

## ఇది ఎలా వ్యాపిస్తుందంటే...!



**కేరళ (ప్రశ్న న్యూస్):** 'మెదడును తినే అమీబా'గా పిలిచే ఒక ప్రాణాంతక ఇన్ఫెక్షన్ ఇప్పుడు కేరళ రాష్ట్రాన్ని వణికిస్తోంది. ప్రైమరీ అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ (పామ్) అనే ఈ మెదడు వ్యాధి కారణంగా ఈ ఏడాదిలో ఇప్పటివరకు 61 కేసులు నమోదు కాగా, 19 మంది ప్రాణాలు కోల్పోయారు. గత కొద్ది వారాలుగా మరణాల సంఖ్య పెరగడంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ హై అలర్ట్ ప్రకటించింది. నేగ్లేరియా ఫౌలరీ అనే సూక్ష్మజీవి వల్ల ఈ వ్యాధి సోకుతుంది. ఇది సాధారణంగా చెరువులు, సరస్సులు, బావులు వంటి మంచినీటి వనరులలో నివసిస్తుంది. కలుషితమైన నీటిలో ఈత కొట్టడం, స్నానం చేయడం లేదా మునకలు వేయడం వంటి పనులు చేసినప్పుడు, ఈ అమీబా ముక్కు ద్వారా శరీరంలోకి ప్రవేశించి నేరుగా మెదడుకు చేరుకుంటుంది. అక్కడ మెదడు కణజాలాన్ని నాశనం చేయడం ప్రారంభిస్తుంది. దీనివల్ల మెదడులో తీవ్రమైన వాపు ఏర్పడి, అధిక శాతం కేసులలో మరణానికి దారితీస్తుంది. అయితే, కలుషిత నీటిని తాగడం వల్ల ఈ వ్యాధి రాదని, ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గతంలో కోజికోడ్, మలప్పురం వంటి కొన్ని జిల్లాల్లో మాత్రమే కనిపించిన ఈ కేసులు, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా నమోదు కావడం ఆందోళన పెంచుతోంది. "గతంలోలా కాకుండా, ఇప్పుడు ఒకే నీటి వనరుకు సంబంధించిన కేసులు కాకుండా, వేర్వేరు ప్రాంతాల్లో ఒక్కో కేసు నమోదవుతోంది. ఇది వ్యాధి వ్యాప్తిని గుర్తించడాన్ని క్లిష్టతరం చేస్తోంది" అని కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. బాధితులలో మూడు నెలల పసికందు నుంచి 91 ఏళ్ల వృద్ధుని వరకు ఉండటం వ్యాధి తీవ్రతకు అద్దం పడుతోంది. వాతావరణ మార్పుల కారణంగా నీటి ఉష్ణోగ్రతలు పెరగడం కూడా ఈ అమీబా వృద్ధికి దోహదపడుతోందని అంచనా వేస్తున్నారు.(ఈ వ్యాధి లక్షణాలు సాధారణ మెదడువాపు వ్యాధిని పోలి ఉంటాయి. తీవ్రమైన తలనొప్పి, జ్వరం, వాంతులు వంటి లక్షణాలతో ఇది మొదలవుతుంది. వ్యాధిని ముందుగా గుర్తించడం చాలా కష్టం కాబట్టి, చికిత్స ఆలస్యమై ప్రాణాల మీదకు వస్తోంది. సరైన సమయంలో వ్యాధిని నిర్ధారిస్తే ప్రత్యేక మందులతో ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. నిల్వ ఉన్న నీటిలో, శుభ్రంగా లేని చెరువులు, సరస్సులలో స్నానం చేయవద్దని హెచ్చరించింది. తప్పనిసరి పరిస్థితుల్లో ఈత కొట్టాల్సి వస్తే ముక్కుకు క్లిప్స్ పెట్టుకోవాలని సూచించింది. బావులు, నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం సహకారంతో ఆరోగ్య శాఖ అధికారులు వివిధ ప్రాంతాల్లోని నీటి నమూనాలను సేకరించి పరీక్షిస్తున్నారు. నిల్వ నీటితో సంబంధం ఏర్పడిన తర్వాత జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రభుత్వం ప్రజలను కోరింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588